www.vishalabharati.com
epaper:vishalabharati.com

శనివారం, హైదరాబాద్
30 సెప్టెంబర్ 2023
సంపుటి:1 సంచిక:251

# విశాల భారతి

తెలుగు దినపత్రిక

**విలేకరులు కావలెను**

మీకు వత్తిడి లేని జర్నలిజంపై ఆసక్తి ఉందా..? అయితే మీకు ఆ అవకాశాన్ని మేం కల్పిస్తాం. స్థానిక సమస్యలపై అవగాహనతో కూడిన అనుభవం ఉంటే చాలు.. సమాజహితమే లక్ష్యంగా వెలువడి, ఎంతో నిబద్ధతతో తక్కువ కాలంలోనే రాష్ట్ర వ్యాప్తంగా శరవేగంగా విస్తరిస్తున్న 'విశాల భారతి' తెలుగు దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది. ఉమ్మడి రంగారెడ్డి, హైదరబాద్ మెదక్ జిల్లాల్లో పనిచేసేందుకు జిల్లా ఇన్‌చార్జిలు , మండల రిపోర్టర్లు కావలెను. జర్నలిజంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుంది.

సంప్రదించవలసిన నంబర్లు
ఫోన్ : 85004 62531,99084 15381
మెయిల్ : ashokvbnews@gmail.com



## ఐసీయూలో హస్తం పార్టీ

### కాంగ్రెస్ గెలిస్తే కరెంటు వచ్చేది మూడు గంటలే..
### మోడీకి తెలంగాణ మీద ఎందుకింత కక్ష
### నిరంజన్ రెడ్డి కేసీఆర్ కుడి భుజం
### తెలంగాణ ఉద్యమాన్ని ముందుండి నడిపించారు
### ఐటీ పరిశ్రమలశాఖ మంత్రి కేటీఆర్

**విశాలభారతి, వనపర్తి:** దేశంలోనూ, రాష్ట్రంలోనూ హస్తం పార్టీ ఐసీయూలో ఉందని ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ స్కాములు చేసిన పార్టీ అని.. అటువంటి పార్టీ ఇచ్చే మోసపూరిత హామీలు నమ్మొద్దని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పాలనలో స్కీములు తీసుకొస్తే.. కాంగ్రెస్ పార్టీ మాత్రం స్కాములు చేసిందని ఐటీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ పవర్ లోకి వస్తే కేవలం మూడు గంటల పాటు మాత్రమే కరెంట్ వస్తుందని ఎద్దేవా చేశారు. ఆ పార్టీ నేతలే ఆ విషయం ఒప్పుకుంటున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో కన్నీళ్లు మిగులుతాయని.. బీఆర్ఎస్ పాలనలో మాత్రం సాగునీటి ప్రాజెక్టులు నిర్మిస్తున్నామని చెప్పారు. వనపర్తి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన వనపర్తి పదేళ్ల ప్రగతి మహాసభలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు.కాంగ్రెస్ పార్టీవి వారంటీ లేని గ్యారంటీలు అని, ఆ పార్టీ ఐసీయూలో ఉన్నదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అంటే మైగ్రేషన్, బీఆర్ఎస్ అంటే ఇరిగేషన్ అని పేర్కొన్నారు. కాంగ్రెస్‌ను నమ్ముకుంటే 24 గంటల కరెంటు పోయి.. మూడు గంటల కరెంట్ రావడం ఖాయమన్నారు. నల్లా నీళ్లు కూడా బంద్ అవుతాయి.. ఆ నీళ్ల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు.పాలమూరుకు

..మిగతా 2 లో



## రేపు మోడీ రాక

### ప్రధాని మోదీ పర్యటన షెడ్యూల్ ఖరారు
### అక్టోబర్ 01న మహబూబ్ నగర్ 03న నిజామాబాద్
### తెలంగాణపై మోడీ ఫోకస్... ఎన్నికలే లక్ష్యంగా సభలు

**హైదరాబాద్,విశాలభారతి:** రాష్ట్రంలో మరికొన్ని నెలల్లో ఎన్నికలు జరగనుండటంతో... రాజకీయ వాతావరణం క్రమంగా వేడెక్కుతోంది. గెలుపే లక్ష్యంగా ప్రధాన పార్టీలు ప్రత్యేక దృష్టి సారిస్తున్నాయి. ముఖ్యంగా బీజేపీ.. కేసీఆర్ను ఎలాగైనా ఈ సారి గద్దె దించాలని ప్రయత్నిస్తోంది. ఇందుకోసం ఇప్పటికే వ్యూహాలు రచిస్తోంది. ఇందులో భాగంగానే ప్రధాని మోదీ తెలంగాణలో రెండ్రోజుల పాటు పర్యటించనున్నారు. అదేవిధంగా అక్టోబర్ 1న మహబూబ్నగర్ లో , అక్టోబర్ 3న నిజామాబాద్ లో జరిగే బహిరంగ సభల్లో మోదీ పాల్గొంటారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిజామాబాద్ పర్యటన షెడ్యూల్ కూడా ఖరారైంది. అక్టోబర్ 1న మహబూబ్ గర్ పర్యటనకు వస్తున్న ప్రధాని.. 3వ తేదీన

..మిగతా 2 లో



## 24 గంటల కరెంట్ పై చర్చకు వస్తరా?

### మంత్రి హరీశ్ రావుకు ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సవాల్
### నిరూపిస్తే తన పదవికి రాజీనామా చేస్తానని వెల్లడి
### రైతులకు 14 గంటల కరెంట్ కూడా ఇస్తలేరని ఫైర్
### చంద్రబాబు వార్త వస్తే.. టీవీ ఆఫ్ చేస్తున్నాని కామెంట్..
### 'గ్రూప్స్' రద్దుతో నిరుద్యోగులకు తీరని నష్టం అని ఆవేదన

..మిగతా 2 లో



## తెలంగాణకు మంచి రోజులు

- కేసీఆర్ పాలనకు చరమగీతం తప్పదు
- పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి
- కొడంగల్ లో చండీ యాగం

**విశాలభారతి, కొడంగల్:** చండీయాగంతో రాష్ట్ర ప్రజలకు స్వేచ్ఛ, సమానత్వం, సమాన అభివృద్ధి సిద్ధించాలని ఆదేవుడిని కోరుకున్నట్లు టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం నాడు కొడంగల్‌లోని ఆయన నివాసంలో మీడియాతో మాట్లాడుతూ..''చండీయాగాన్ని దిగ్విజయంగా పూర్తి చేసేందుకు సహకరించిన అందరికీ కృతజ్ఞతలు. కొడంగల్ నియోజకవర్గంతో పాటు రాష్ట్ర ప్రజలు సుఖ, సంతోషాలతో విలసిల్లాలని కోరుకుంటున్నా. తెలంగాణలో ప్రజా రంజకమైన పాలన రావాలి. సంక్షేమం, అభివృద్ధి రాష్ట్రంలో సమాన స్థాయిలో ఉండాలని ఆశిస్తున్నా. తెలంగాణకు మంచిరోజులు వస్తాయని ఆశిస్తున్నా. కొడంగల్ ప్రజల ఆశీర్వాదం వల్లే నేను ఈ స్థాయికి వచ్చా..భవిష్యత్‌లో కూడా మీ ఆశీస్సులు ఇలాగే ఉండాలని కోరుకుంటున్నా'' అని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.




## విపక్షాల దిమ్మ తిరిగేలా బీఆర్ఎస్ మేనిఫెస్టో..

### ఆర్థిక, వైద్యారోగ్య శాఖామంత్రి హరీశ్‌రావు
### సంక్షేమ పథకాల స్వర్ణయుగం కేసీఆర్‌ప్రభుత్వం
### కోతలు లేని కరెంటు ఇస్తున్న తెలంగాణ ప్రభుత్వం
### తెలంగాణ ప్రభుత్వ పథకాలను గుర్తు చేసిన మంత్రి

**రామన్నపేట, విశాల భారతి:** కేసీఆర్‌ప్రభుత్వం సంక్షేమ పథకాల స్వర్ణయుగం అని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభాలు చేశారు. పట్టణంలో 50 పడకల ప్రభుత్వ ఆస్పత్రి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం రూ. 2. 5 కోట్లతో చేపట్టిన చెన్నకేశవ ఆలయం నిర్మాణం ఎస్టీవో ఆఫీసులను ప్రారంభించారు. అనంతరం జూనియర్ కాలేజీ ఆవరణ ఏర్పాటు చేసిన సభలో హరీశ్‌రావు మాట్లాడుతూ కోతలు లేకుండా కరెంట్‌ను అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. ఇంటింటికి తాగునీరు అందించిన ఘనత

..మిగతా 2 లో



## మేనకాగాంధీపై ఇస్కాన్ రూ. 100 కోట్ల దావా

**విశాలభారతి, నేషనల్ బ్యూరో:** ఇస్కాన్' సంస్థ గోవులను కసాయిలకు విక్రయిస్తోందంటూ బీజేపీ పార్లమెంటు సభ్యురాలు మేనకా గాంధీ చేసిన ఆరోపణలు దుమారం రేపుతున్నాయి. దీనిపై "అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంఘం'' అభ్యంతరం వ్యక్తం చేసింది. మేనకాగాంధీ చేసిన ఆరోపణలు పూర్తిగా నిరాధారమని, ఆమె వ్యాఖ్యలను భక్తులు తీవ్ర ఆవేదనకు గురిచేశాయని పేర్కొంది. బీజేపీ ఎంపీంపై రూ.100 కోట్ల పరువునష్టం దావా వేయనున్నట్టు తెలిపింది. ఇందుకు సంబంధించిన నోటీసులను కూడా మేనకాగాంధీకి పంపింది. 'ఇస్కాన్' సంస్థపై ఇటీవల మేనకాగాంధీ చేసిన ఆరోపణల వీడియో సోషల్ మీడియాలో సంచలనం రేపాయి. ఇస్కాన్‌ను అతిపెద్ద 'మోసపూరితమైన సంస్థ'గా ఆమె అభివర్ణించారు. ఇస్కాన్‌కు దేశంలో అనేక గోశాలలు ఉన్నాయని, వాటి నిర్వహణ కోసం ప్రభుత్వాల నుంచి

..మిగతా 2 లో



..మిగతా 2 లో

## రాగల మూడు రోజులు భారీ వర్షాలు



# ఐసీయూలో హస్తం పార్టీ

మొదటిపేజీ తరువాయి

వస్తున్న మోదీ పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలకు జాతీయహోదా ఇవ్వాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు న్యాయంగా రావాల్సిన 575 టీఎంసీలను కేటాయించాలన్నారు. మోడీకి తెలంగాణ అంటే ఎందుకింత కక్ష అని ప్రశ్నించారు. వాల్మీకీ బోయలకు ఎస్టీ హోదా కోసం రెండుసార్లు తీర్మానం పంపినా కేంద్రం పట్టించుకోలేదని మండిపడ్డారు.

**దత్తత తీసుకొన్నోళ్లు దగా చేశారు**

కొంతమంది లీడర్లు పాలమూరును దత్తత తీసుకొని కూడా దగా చేశారని కేటీఆర్ దుయ్యబట్టారు. కేంద్రంలో ఏ ప్రభుత్వం ఉన్నా.. మన ప్రమేయం ఉండాలని చెప్పారు. అప్పుడే హక్కులను సాధించుకోగలుగుతామన్నారు. కేంద్రంలో మన ప్రమేయం లేకుండా ప్రభుత్వం ఏర్పడొద్దన్నారు. కేంద్రంలో మనం ఉంటేనే మనకు రావాల్సిన హక్కులు వస్తాయన్నారు. గులాబీ జెండా ఎగిరే వరకు పాలమూరును పట్టించుకోలేదని విమర్శించారు. జిల్లా నుండి 14 లక్షల మంది వలసపోతుంటే ఏ ముఖ్యమంత్రి పట్టించుకోలేదు. నది పక్కన నేలలున్నా ఏ ప్రభుత్వం కూడా నీళ్లివ్వలేదు. ఆర్డీఎస్ తూములు పగులగొట్టి నీళ్లు తీసుకుపోతున్నా పట్టించుకోలేదు. అక్రమంగా నీళ్లు తీసుకుపోతుంటే హారతులిచ్చి పంపించింది దగుల్బాజీ కాంగ్రెస్ నేతలే అని కేటీఆర్ మండిపడ్డారు. వనపర్తి నియోజకవర్గంలో లక్షా 25 వేల ఎకరాలకు నీళ్లొచ్చాయంటే అది నిరంజన్ రెడ్డి ఘనత, కేసీఆర్ ఆశీస్సుల వల్లే సాధ్యం అయిందని మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. డిగ్రీ కళాశాల కోసం ధర్నాలు చేసిన స్థితి నుండి వనపర్తికి మెడికల్, ఇంజినీరింగ్ కళాశాలలు వచ్చాయని గర్వంగా గల్లా ఎగరేసి చెప్పొచ్చు. రూ. 180 కోట్లతో నూతన ఆసుపత్రిని నిర్మించారు. వనపర్తిని జిల్లా చేసి కలెక్టరేట్ నిర్మించారు. అంటూ కేటీఆర్ ప్రశంసించారు.

# రేపు మోడీ రాక

మొదటిపేజీ తరువాయి

నిజామాబాద్లో పర్యటించనున్నారు. బీదర్ నుంచి హెలికాప్టర్లో మధ్యాహ్నం 2:55కి నిజామాబాద్కు చేరుకుంటారు. 3 గంటల నుంచి 3:35 వరకు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలను ప్రధాని చేయనున్నారు. ఆ కార్యక్రమం అనంతరం.. బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించే బహిరంగ సభా స్థలికి చేరకుంటారు. 3:45 నుంచి 4:45 వరకు బహిరంగ సభలో పాల్గొని కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పతకాలు, తెలంగాణకు కేటాయించిన నిధులు వివరిస్తూనే బీఆర్ఎస్ సర్కార్ వైఫల్యాలు, కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న ద్వంద వైఖరిపై విమర్శనాస్త్రాలు సంధిస్తారని పార్టీ వర్గాలు తెలిపాయి. ప్రధాని మోదీ బహిరంగ సభను ముగించుకుని సాయంత్రం 5 గంటలకు నిజామబాద్ నుంచి హెలికాప్టర్లో బీదర్ బయలుదేరి వెళ్లనున్నారు. మరోవైపు ప్రధాని మోదీ మహబూబ్నగర్ పర్యటన షెడ్యూల్ రెండురోజుల క్రితమే ఖరారైన విషయం తెలిసిందే. మోదీ శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి ప్రత్యేక విమానంలో అక్టోబర్ 1వ తేదీన మధ్యాహ్నం 1:30 గంటలకు చేరుకుంటారు. అక్కడి నుంచి నేరుగా హెలికాప్టర్లో మహబూబ్నగర్కు బయలుదేరనున్నారు. మధ్యాహ్నం 2:05 గంటలకు మహబూబ్నగర్కు చేరుకుని 2:15 నుంచి 2:50 వరకు పలు అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నారు. అనంతరం పక్కనే ఉన్న బహిరంగ సభా స్థలికి మధ్యాహ్నం 3 గంటలకు చేరుకోనున్నారు. బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమరభేరీ సభలో పాల్గొని.. ఈ సభావేదిక నుంచే ఎన్నికల శంఖారావాన్ని ప్రధాని మోదీ పూరించనున్నారు. అలాగే సాయంత్రం 4 గంటలకు సభ ముగించుకుని హెలికాప్టర్లో శంషాబాద్ విమానాశ్రయానికి బయలుదేరి వెళ్లనున్నారు. సాయంత్రం 4.45 గంటలకు ఢిల్లీకి తిరిగి పయనం కానున్నారు. మోదీ పర్యటన అనంతరం.. త్వరలోనే కేంద్ర హోంమంత్రి అమిత్షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా వంటి జాతీయ నాయకులు కూడా తెలంగాణ పర్యటనకు రానున్నారు. బస్సు యాత్ర(Bus Yatra) స్థానంలో ఇలా అసెంబ్లీ సెగ్మెంట్ల వద్ద జాతీయ నేతలతో సమావేశాలు నిర్వహించనున్నారు.

ప్రధాని సభలకు భారీ జన సమీకరణపై పార్టీ నాయకత్వం దృష్టి సారించింది. ముఖ్యంగా మహిళా బిల్లు ఆమోదం నేపథ్యంలో మహిళల భాగస్వామ్యం ఎక్కువగా ఉండేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మేరకు ఆయా నియోజకవర్గ నాయకులకు బాధ్యతలు అప్పగించారు. నిజామాబాద్ సభ ఏర్పాట్లను కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్రెడ్డి స్వయంగా పరిశీలిస్తుండగా.. మహబూబ్నగర్లో ఏర్పాట్లను రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ పర్యవేక్షిస్తున్నారు.

# పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్

**హైదరాబాద్,విశాలభారతి:** రాష్ట్రంలో పలు జిల్లాల్లో మూడు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు పడతాయని వాతావరణ శాఖ వెల్లడించింది. ఈశాన్య ప్రాంతాల్లోని తూర్పు, మధ్య బంగాళాఖాతంలో శుక్రవారం అల్పపీడనం ఏర్పడినట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. దీనికి అనుబంధంగా ఉన్న ఆవర్తనం సముద్ర మట్టం నుంచి 7.6 కిమీ ఎత్తు వరకు వ్యాపించిందని తెలిపింది. ఈరోజు తూర్పు పశ్చిమ షియర్ జోన్ సుమారుగా 15ఎన్ అక్షాంశం వెంబడి సగటు సముద్ర మట్టం నుంచి 3.1 4.5 కిమీ. మధ్య స్థిరంగా కొనసాగుతుందని ఓ ప్రకటనలో వెల్లడించింది. అందువల్ల రాష్ట్రంలో రాగల మూడు రోజుల పాటు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. శుక్రవారం సిద్ధిపేట, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, మహబూబ్నగర్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. నాలుగు రోజుల పాటు ఆయా జిల్లాల్లో ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది.

# మేనకాగాంధీపై ఇస్కాన్ రూ. 100 కోట్ల దావా

మొదటిపేజీ తరువాయి



భూములు సహా చాలా ప్రయోజనాలను ఆ సంస్థ పొందుతోందన్నారు. అయితే ఇటీవల తాను ఆంధ్రప్రదేశ్లోని అనంతపూర్ గోశాలకు వెళ్లి చూడగా అక్కడ పాలిచ్చే ఆవు ఒక్కటీ లేదన్నారు. గోవులన్నీ కసాయిలకు అమ్మేశారని ఆరోపించారు.

**7 రోజుల్లోగా సమాధానం ఇవ్వకుంటే..**

మేనకా గాంధీ చేసిన ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని కోల్కతా ఇస్కాన్ ఉపాధ్యక్షుడు రాధారమణ దాస్ తెలిపారు. ''ఇస్కాన్పై నిరాధారణ ఆరోపణలు చేసినందుకు గాను మేనకాగాంధీకి ఈ రోజు రూ.100 కోట్ల పరువునష్టం నోటీసులు పంపాం. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఇస్కాన్ భక్తులు, మద్దతుదారులు, శ్రేయోభిలాషులు మేనకాగాంధీ చేసిన ఆరోపణలతో తీవ్ర ఆవేదనకు గురయ్యారు. ఆమె వ్యాఖ్యలు ఇస్కాన్ పరువుకు భంగం కలిగించేలా ఉన్నాయి. ఇస్కాన్పై జరుపుతున్న ఈ దుష్ప్రచారానికి అడ్డుకట్ట వేసి న్యాయం పొందేంతవరకూ మేము వెనక్కి తగ్గేది లేదు'' అని ఆయన తెలిపారు. అనంతపూర్ గోశాల గురించి మేనక మాట్లాడారని, అయితే ఆమె గోశాలకు వచ్చినట్టు తమ భక్తులు కానీ, ఇస్కాన్ సభ్యులు గానీ చూడనేలేదన్నారు. తాను వెళ్ళని చోటు గురించి ఆమె ఎలా మాట్లాడతారని ప్రశ్నించారు. బీజేపీ నేతలతో సహా పార్టీలకు అతీతంగా చాలామంది మేనక గాంధీ వ్యాఖ్యలను ఖండించారని, తాము ఇచ్చిన నోటీసులు వారం రోజుల్లోగా ఆమె స్పందించకుంటే ఆమెపై రూ.100 కోట్ల పరువునష్టం దావా వేస్తామని రాధారమణ దాస్ చెప్పారు.

# 24 గంటల కరెంట్ పై చర్చకు వస్తరా?

విశాల భారతి, హైదరాబాద్:



తెలంగాణలో వ్యవసాయానికి 24గంటల కరెంట్ ఇస్తున్నట్టు నిరూపిస్తే ఎంపీ పదవికి రాజీనామా చేస్తానని కాంగ్రెస్స్టార్క్యాంపెయినర్, భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్రెడ్డి సవాల్విసిరారు. ఒకవేళ నిరూపించకపోతే మంత్రులు కేటీఆర్ , హరీశ్రావు తమ పదవులకు రాజీనామా చేస్తారా? అని సవాల్విసిరారు. శుక్రవారం హైదరాబాద్ లోని ఆయన నివాసంలో ప్రెస్మీట్లో మాట్లాడారు. తెలంగాణలో చోటు చేసుకుంటున్న తాజా రాజకీయ పరిణామాలపై వెంకట్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. పనిలో పనిగా.. టీడీపీ అధినేత, మాజీ సీఎం చంద్రబాబు అరెస్ట్ పైనా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. టీవీ ఛానళ్లలో బాబు కేసులకు సంబంధించిన కథనాలు వస్తుంటే వెంటనే టీవీ ఆఫ్ చేస్తున్నానన్నారు. చంద్రబాబుకు సంబంధించిన వార్తలు చదవడమే మానేశానని అన్నారు. అసలు బాబు అరెస్ట్పై తానేమీ మాట్లాడదలుచుకోలేదన్నారు. అయినా, ఆంధ్రా గురించి తమకెందుకు అంటూ ప్రశ్నను దాటవేశారు. తమ దృష్టి అంతా కేసీఆర్ను సీఎం కుర్చీ నుంచి దించడంపైనే ఉంటుందని వెంకట్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే తమ పార్టీ ఇచ్చిన 6 హామీలను అమలు చేస్తామన్నారు. తాము చేసేదే చెబుతామని, చెప్పింది చేసి తీరుతామన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి కచ్చితంగా 80 నుంచి 85 సీట్లు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు కోమటిరెడ్డి. ఈసారి కేసీఆర్ ఇంటికి వెళ్లడం ఖాయం అని వ్యాఖ్యానించారు. డబ్బు తీసుకుని టికెట్లు ఇచ్చే సంస్కృతి కాంగ్రెస్ పార్టీలో లేదన్నారు ఎంపీ. టిక్కెట్ల అంశంపై పార్టీ అధిష్టానంతో మాట్లాడుకుంటానని స్పష్టం చేశారు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. పార్టీలో ఉన్న సమస్యలపై కూడా ఢిల్లీలోనే మాట్లాడుతానని అన్నారు.

కాంగ్రెస్ టార్గెట్గా మంత్రి హరీశ్రావు ఇటీవల చేసిన కామెంట్స్పై కోమటిరెడ్డి సీరియస్గా రియాక్ట్ అయ్యారు. 'హరీశ్ .. బీఆర్ఎస్లో ఏం జరుగుతుందో తెలుసుకో!' అంటూ మంత్రికి హితవు పలికారు. కోట్ల రూపాయలకు ఎమ్మెల్యే టిక్కెట్లు అమ్ముకున్నది మీరు కాదా? అని ప్రశ్నించారు. టిక్కెట్లు అమ్ముకునే పరిస్థితి బీఆర్ఎస్లోనే ఉందన్నారు. మంత్రి హరీశ్రావుకు దమ్ముంటే తన సవాల్ను స్వీకరించాలన్నారు. టీఆర్ఎస్ పేరు మార్చుకున్నప్పుడే ఆ పార్టీ కథ ముగిసిందని వ్యాఖ్యానించారు. ఎవరైనా తెలంగాణ పేరును మార్చుకుంటారా? అని ప్రశించారు. మరి బీఆర్ఎస్గా పేరు మార్చుకున్న పార్టీ.. ఇతర రాష్ట్రాల్లో ఎందుకు పోటీ చేయడం లేదని ప్రశ్నించారు. సీఎం కేసీఆర్ది రజాకార్ల పాలన అని విమర్శించారు. సీఎం కేసీఆర్ 24 గంటల కరెంట్ ఇస్తానని మోసం చేసి రైతుల నోట్లో మట్టి కొట్టారన్నారు. మీ హామీలు నమ్మి రైతులు లక్షల ఎకరాల్లో పంటలు వేస్తే సగం ఎండిపోతున్నాయన్నారు. ఎక్కడ కూడా 14 గంటలు మించి కరెంట్ ఇవ్వడం లేదని, ఏ సబ్ స్టేషన్ కి రమ్మంటావో చెప్పండి తాను చర్చకు సిద్ధమని కేటీఆర్, హరీశ్రావుల కు సవాల్ విసిరారు. కరెంట్ ఇయ్యక వర్షాలు పడక పంటలన్నీ ఎండిపోతున్నాయన్నారు. 'ఈ నెల రోజులైనా కరెంట్ మంచిగా ఇవ్వండి. నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి. 50 లక్షల మంది రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇంకో నెలలో ధాన్యం చేతికి వస్తుంది. ఇప్పటివరకు సివిల్ సప్లై మినిస్టర్ రివ్యూ మీటింగ్ పెట్టలేదు. గన్ని బ్యాగ్ లు, టార్పాలిన్ కవర్లు, తాలు మిషన్లు, ఐకేపీ సెంటర్ల నిర్వహణపై మీ ప్రణాళికలు ఏవి..? ప్రజా సమస్యలు గాలికొదిలి ఎన్నికల్లో ఏ విధంగా గెలవాలని ఎత్తుగడలు వేస్తున్నారు. దళితబంధు, బీసీ బంధులు అమ్ముకుంటున్నారు. హరీశ్రావు మీ పార్టీలో ఏం జరుగుతుందో మొదలు చూసుకో.. 9 ఏండ్లలో ఏనాడు నిరుద్యోగులను పట్టించుకోని ప్రభుత్వం గ్రూప్ పరీక్షలు సక్రమంగా నిర్వహించలేక వారి ఉసురు పోసుకుంటుంది. రెండు సార్లు గ్రూప్ పరీక్షల రద్దుతో నిరుద్యోగులకు తీరని నష్టం జరిగింది. గ్రూప్ పరీక్షలు రాసిన ఒక్కో నిరుద్యోగ విద్యార్థికి ఒక లక్ష రూపాయలు నష్ట పరిహారం చెల్లించాలి. 70 వేల పోస్టులు ఖాళీగా ఉంటే 6 వేల పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చి వాటిని కూడా సక్రమంగా పరీక్షలు నిర్వహించలేని దౌర్భాగ్య స్థితిలో ప్రభుత్వం ఉంది. తాము అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఆరు గ్యారెంటీ లను అమలు చేసి తీరుతాం.' అని వెంకట్రెడ్డి స్పష్టం చేశారు.

# ప్రధాని వస్తుంటే సీఎంకి జ్వరం మొదలైంది



- ముఖ్యమంత్రిగా ఉండే అర్హత కేసీఆర్ కి లేదు
- దమ్ముంటే అమరవీరుల స్థూపం వద్ద చర్చకు రావాలి
- బీజేపీ స్టేట్ చీఫ్ కిషన్ రెడ్డి

**హైదరాబాద్,విశాలభారతి:** ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్ర పర్యటనకు వచ్చినప్పుడల్లా.. ముఖ్యమంత్రి కేసీఆర్ కు జ్వరం వస్తుందని కిషన్ రెడ్డి ఎద్దేవా చేశారు. తెలంగాణకు కేంద్రం ఏమీ చేసింది.. బీఆర్ఎస్ సర్కారు ఏమీ చేసిందో చెప్పడానికి.. కేసీఆర్ సిద్ధమా అని సవాల్ విసిరారు. సీఎంకు దమ్ముంటే అమరవీరుల స్థూపం వద్ద చర్చకు రావాలని డిమాండ్ చేశారు. తన పనితీరుకు కేటీఆర్ సర్టిఫికెట్ అక్కరలేదని.. తెలంగాణ ప్రజలు ఇచ్చారని స్పష్టం చేశారు.

ముఖ్యమంత్రిగా ఉండే అర్హత కేసీఆర్కు లేదని కిషన్ రెడ్డి ఆరోపించారు. ప్రధాని వస్తే అన్ని రాష్ట్రాల సీఎంలు స్వాగతం పలికేందుకు వస్తారని.. సీపీఎం ముఖ్యమంత్రి కూడా స్వాగతం పలుకుతారని గుర్తు చేశారు. కేసీఆర్ మాత్రం ప్రధాని తెలంగాణకు వస్తే స్వాగతం పలికేందుకు రారని మండిపడ్డారు. బీజేపీ ఇరకాటంలో పెట్టే కుట్ర కేసీఆర్ కుటుంబం చేస్తోందని దుయ్యబట్టారు. ప్రధాని నరేంద్ర మోదీ అక్టోబర్ 1, 3 తేదీల్లో తెలంగాణ పర్యటనకు ప్రధాని మోదీ రాబోతున్నారని.. కిషన్ రెడ్డి తెలిపారు. 1న మహబూబ్నగర్, 3న నిజామాబాద్ జిల్లాల్లో నిర్వహించే బహిరంగ సభల్లో పాల్గొంటారని చెప్పారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనులకు మోదీ.. శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేస్తారని పేర్కొన్నారు. పాలమూరు కేంద్రంగా రూ.13,545 కోట్ల అభివృద్ధి పనులను ప్రధాని జాతికి అంకితం చేస్తారని కిషన్రెడ్డి వివరించారు.

ఇందులో భాగంగా రూ.6,404 కోట్లతో చేపట్టే కొత్త జాతీయ రహదారుల ప్రాజెక్టులను.. ప్రధాని మోదీ ప్రారంభిస్తారని కిషన్రెడ్డి తెలిపారు. మహబూబ్నగర్లో హెచ్పీసీఎల్ గ్యాస్ పైపులైన్ను ప్రధాని జాతికి అంకితం చేయనున్నట్లు వివరించారు. రూ.2661 కోట్లతో హసన్చర్లపల్లి హెచ్పీసీఎల్ గ్యాస్ పైపులైన్ నిర్మాణాన్ని చేపట్టనున్నట్లు చెప్పారు. ఈ నిర్మాణం ద్వారా 35 లక్షల మందికి లబ్ధి కలుగుతుందని కిషన్రెడ్డి పేర్కొన్నారు. జక్లేర్ కృష్ణ మధ్య కొత్త రైల్వే లైనును ప్రధాని నరేంద్ర మోదీ జాతికి అంకితం చేస్తారని కిషన్రెడ్డి తెలిపారు. తద్వారా హైదరాబాద్గోవా మధ్య 120 కిలోమీటర్ల మేర దూరం తగ్గుతుందని చెప్పారు. గోవా వెళ్లే హైదరాబాద్ పర్యాటకులకు లబ్ధి చేకూరుతుందని వివరించారు. కాచిగూడరాయచూర్ రైలు సర్వీసును ప్రధాని ప్రారంభిస్తారని పేర్కొన్నారు. కృష్ణపట్నం నుంచి తెలంగాణకు మల్టీ ప్రొడక్ట్ పైపులైన్ నిర్మాణంను చేపట్టనున్నట్లు కిషన్రెడ్డి వెల్లడించారు. తొలి విడత రూ.1932 కోట్లతో మల్టీ ప్రొడక్ట్ పైపులైన్ నిర్మాణం జరగనుందని.. తెలంగాణ అవసరాల కోసం కేంద్రం ఈ పైపులైను నిర్మిస్తోందని కిషన్రెడ్డి తెలిపారు. దీనిద్వారా డీజిల్, పెట్రోల్, కిరోసిన్, జెట్ ఇంధనం పైపులైన్ సరఫరా చేయనున్నట్లు చెప్పారు. హెచ్సీయూలో ఆరు నూతన భవనాలను ప్రధాని మోదీ ప్రారంభిస్తారని వివరించారు. హీరా అనే విధానంతో రాష్ట్రంలో రూ.1.2 లక్షల కోట్లతో జాతీయ రహదారుల నిర్మాణం జరిగిందని పేర్కొన్నారు. కొత్త జిల్లాల్లోనూ యుద్ధప్రాతిపదికన జాతీయ రహదారులను అనుసంధానం చేస్తున్నట్లు కిషన్రెడ్డి వ్యాఖ్యానించారు. 66 సంవత్సరాల్లో కంటే.. 9 ఏళ్లలోనే తెలంగాణలో రహదారుల నిర్మాణం ఎక్కువగా జరిగిందని కిషన్రెడ్డి తెలిపారు. రైల్వే బడ్జెట్ను మోదీ ఘనంగా పెంచారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు బడ్జెట్ కేటాయించేది తప్పితే.. ప్రాజెక్టులు పూర్తి చేసేది కాదని విమర్శించారు. రాష్ట్రంలో రైల్వే వ్యవస్థ మెరుగైందని చెప్పారు. దేశంలో 75 విమానాశ్రయాలు ఉంటే మోదీ ప్రధాని అయ్యాక 153 ఎయిర్పోర్టులకు పెంచారని కిషన్రెడ్డి గుర్తు చేశారు.

నిజామాబాద్ పర్యటనలో ప్రధాని మోదీ రూ.8021 కోట్ల అభివృద్ధి పనులను ప్రజలకు అంకితం చేస్తారని కిషన్రెడ్డి తెలిపారు. రామగుండంలో నిర్మించిన 800 మెగావాట్ల ఎన్టీపీసీ విద్యుత్ ప్లాంట్ను ప్రారంభిస్తారని చెప్పారు. అల్ట్రా సుపర్ క్రిటికల్ సాంకేతికతను ఈ ప్రాజెక్టులో ఉపయోగించడం జరిగిందని.. ఇందులో బొగ్గు వినియోగం తక్కువ.. విద్యుత్ ఉత్పత్తి ఎక్కువగా ఉంటుందని వివరించారు. రూ.1360 కోట్లతో 496 బస్తీ దవాఖానాలను, 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్లను ప్రతి జిల్లాలో నిర్మించే పనులను మోదీ వర్చువల్గా ప్రారంభించనున్నట్లు కిషన్రెడ్డి వెల్లడించారు. రూ.305 కోట్లతో నిర్మితమైన రైల్వే విద్యుత్ లైన్ను ప్రజలకు ప్రధాని మోదీ అంకితం చేస్తారని కిషన్రెడ్డి పేర్కొన్నారు. కొమురవెల్లి దేవస్థానం వద్ద రైల్వేస్టేషన్ ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. పాలమూరు ప్రజా గర్జన పేరుతో బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ప్రధాని హాజరయ్యే బహిరంగ సభలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# విపక్షాల దిమ్మ తిరిగేలా బీఆర్ఎస్ మేనిఫెస్టో..

మొదటిపేజీ తరువాయి



కేసీఆర్దే నన్నారు. వృద్ధులు దివ్యాంగులు, వితంతువుల ఆత్మగౌరవాన్ని పెంచిన ఘనత కేసీఆర్కే దక్కుతుందని అన్నారు. ఆడబిడ్డ ఉన్న ప్రతి తల్లికి కల్యాణ లక్ష్మీ పేరుతో కేసీఆర్ కొండంత అండతో రాష్ట్రంలో రూ. 12. 74 వేల పెళ్లిళ్లకు సాయమందించారన్నారు. 4 లక్షల మందికి మాట ఇచ్చిన మాట ప్రకారం రూ. 2వేల పింఛన్ఇచ్చింది బీఆర్ఎస్ప్రభుత్వమేనన్నారు. మహిళలు, యువత, కుల వృత్తులు బలపడడానికి కేసీఆర్ కృషి చేస్తున్నారని అన్నారు. ప్రతిపక్షాలకు దిమ్మ తిరిగేలా బీఆర్ఎస్మేనిఫెస్టో త్వరలో ప్రకటిస్తామని హరీశ్ రావు అన్నారు. తెలంగాణ అభివృద్ధిపై ప్రజల్లో ఎంత చర్చ జరిగితే అంత మంచిదని, ప్రజల తీర్పును ఎప్పుడు శిరసావహిస్తామన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ సర్కార్కు ప్రజలు వెన్నుదన్నుగా ఉన్నారన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్మూడోసారి అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీశ్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్యేలు చిరుమర్తి లింగయ్య , పైళ్ల శేఖర్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి , ఆయిల్ఫెడ్, షీప్, గోట్స్ కార్పొరేషన్ల చైర్మన్లు రామకృష్ణారెడ్డి , దూదిమెట్ల బాలరాజు యాదవ్, నల్గొండ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, పైళ్ల రాజవర్ధన్ రెడ్డి, ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి, జడ్పీటీసీ పున్న లక్ష్మి జగన్మోహన్, సింగిల్విండో చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**త్వరలోనే శుభవార్తలు వింటారు..**

బీఆర్ఎస్మేనిఫెస్టోపై మంత్రి హరీశ్రావు ఆసక్తి పెంచారు. కాంగ్రెస్, బీజేపీ దిమ్మ తిరిగేలా బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో ఉంటుందని ప్రకటించారు. రాష్ట్రంలోని అన్ని వర్గాలు సంతోషపడేలా సీఎం కేసీఆర్ శుభవార్తలు చెబుతారని చెప్పారు. ఆరు గ్యారెంటీలు అంటూ మేనిఫెస్టోతో కాంగ్రెస్ హడావిడి చేస్తోంది. బీజేపీ కూడా మోదీ సభల్లో గట్టిగానే హామీల వర్షం కురిపించేలా ఉంది. మరి అధికార పార్టీ సంగతేంటి..? బీఆర్ఎస్ మేనిఫెస్టోలో ఏముంటాయి..? ఆకట్టుకునే అంశాలేంటి..? ఇప్పటికే బీఆర్ఎస్ మేనిఫెస్టోపై తెలంగాణ ప్రజల్లో ఆసక్తి ఉంది.

## ముచ్చటగా మూడోసారి సీఎం కేసీఆరే

- తుంగతుర్తిలో 100 పడకల ఆస్పత్రి కి శంకుస్థాపన

**తుంగతుర్తి:** సూర్యాపేట జిల్లాలోని తుంగతుర్తి నియోజకవర్గంలో రూ. 56.44 కోట్ల పనులకు మంత్రి హరీశ్రావు శంకుస్థాపన చేశారు. మొదటిగా జాజిరెడ్డిగూడెంలోని సాగునీటి రాంగా నిపుణుడు విద్యాసాగర్ రావు తండ్రి రామరాజు లక్ష్మీ రాఘవరావు పేరుమీద నిర్మించిన కళ్యాణ మండపాన్ని మంత్రి ప్రారంభించారు అనంతరం సబ్ మార్కెట్ యార్డ్ వద్ద ఆర్ విద్యాసాగర్ రావు విగ్రహాన్ని ఆవిష్కరించారు. యోగానంద లక్ష్మీనరసింహ స్వామి దేవాలయం సదర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు 7.80 లక్షలతో నిర్మించిన రోడ్డు బిడ్జినీ శంకుస్థాపన చేశారు. తుంగతుర్తి మండలం చౌరస్తాలో 4 కోట్లతో నిర్మించనున్న సెంట్రల్ లైటింగ్ పనులకు శంకుస్థాపన చేశారు. సెంటర్ నుండి పెద్ద ఊరేగింపుతో బాజా భజంత్రాలతో వెళ్లి 44.45 కోట్లతో 100 పడకల హాస్పటల్ ను శంకుస్థాపన చేశారు.అనంతరం బహిరంగ ప్రజా ఆశీర్వాద సభలో మాట్లాడుతూ ముచ్చటగా మూడోసారి సీఎం కేసీఆర్ అని అన్నారు. జిల్లాలో ఇప్పటికే మెడికల్ కాలేజ్ ఏర్పాటు చేయడం జరిగింది బిఆర్ఎస్ ప్రభుత్వం 24గంటలు కరెంటు ఇస్తే భారతీయ జనతా పార్టీ నేతలు కుట్రలు చేస్తున్నారు అని మండిపడ్డారు రాష్ట్రంలో వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగిస్తామని బిజెపి ప్రభుత్వం అంటుంది దానికి కేసీఆర్ ఒప్పుకోకపోతే కేంద్రం నుండి వచ్చే నిధులు మంజూరు చేయలేదని తెలంగాణ మళ్ళీ ఆగావుతుందని మంత్రి అన్నారు. బిఆర్ఎస్ అబద్ధాలు చెప్పాల్సిన పనిలేదని చేసిందే చెబుతామన్నారు ప్రతిరోజు రూ, లు 4050కోట్లతో విద్యుత్ కొనుగోలు చేసే రైతులకు అందిస్తున్నాం. రైతుల మోటార్లకు మీటర్లు బిగించకుండా ఉచిత కరెంటు అందిస్తున్నాం ప్రజలు బిఆర్ఎస్ కు ఓటు వేస్తారని మంత్రి హరీష్ రావు అన్నారు మరోసారి గాదరి కిషోర్ గెలిపిస్తే నియోజకవర్గంలో మరింత అభివృద్ధి అవుతుందని మంత్రి అన్నారు.

తెలంగాణ ప్రభుత్వంలోనే తండాలకు మహర్దశ తెలంగాణ ప్రభుత్వంలోనే తండాలకు మహర్దశ వచ్చిందని మంత్రి జగదీశ్రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి తండాకు రోడ్లు వేశామన్నారు. ఒకప్పుడు త్రాగునీటితో అల్లాడిన తుంగతుర్తి ప్రజలు కాళేశ్వరం ప్రాజెక్టుతో ఆ కొరత తీరిందన్నారు. పేదలకు సేవలు అందించిన నాయకుడు సీఎం కేసీఆర్ కాళేశ్వరం నీళ్లు తుంగతుర్తి నియోజకవర్గనికి తెచ్చిన ఘనత సీఎం కేసీఆర్ కి దక్కుతుందన్నారు. ఎస్ ఆర్ ఎస్ పి నీటిని ఇక్కడికి తీసుకురావాలని ఆలోచన గత ప్రభుత్వాలు చేయలేదని ఎండాకాలం వచ్చిందంటే నీళ్ల కోసం కిలోమీటర్ల దూరం నడిచి పరిస్థితులు లేదంటే చెరువు లో నీరు తాగే పరిస్థితులు ఉండేవి బిఆర్ఎస్ పార్టీ బలగాన్ని చూస్తే ఇతర పార్టీల గుండెల్లో రైలు పరిగెడుతున్నాయని అన్నారు అమావాస్యకు పున్నానికి వచ్చే వారికి ఈ ప్రాంతంలో చోటు లేదు కళ్యాణ లక్ష్మి రైతుబంధు వంటి ఏ ఒక్క పథకం అయినా బిజెపి కాంగ్రెస్ ఫలిత ప్రాంతాల్లో అమలు చేస్తున్నారా మెడికల్ కళాశాలతో సూర్యాపేట జిల్లా అభివృద్ధి వేగవంతం అయిందన్నారు ఒకప్పుడు తాగునీటితో అల్లాడిన ప్రజలు కాళేశ్వరం ప్రాజెక్టుతో ఆ కొరత తీరింది రానున్న ఎన్నికల్లో గాదరి కిషోర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్యేలు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్, బొల్లం మల్లయ్య యాదవ్, ఆయిల్ ఫ్రెండ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గుజ్జ యుగంధర్ రావు, కాసోజు శంకరమ్మ రైతుబంధు జిల్లా కోఆర్డినేటర్ ఎస్ఏ రజాక్ డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు తాటికొండ సీతయ్య , ఎంపీపీ గుండ గాని కవితా రాములు గౌడ్, స్నేహలత ఎంపీటీసీ చెరుకు సుజనా పరమేష్, జడ్పీటీసీ దావుల వీరప్రసాద్ యాదవ్ టీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కలెట్లపల్లి శోభన్ బాబు వైస్ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, కలెక్టర్ ఎస్ వెంకటరావు తదితరులు పాల్గొన్నారు



# ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు

**మోతె , విశాల భారతి :** శుక్రవారం మండల పరిధిలోని ఉర్లుగొండ ఏపీజీవీబీ బ్యాంక్ ఆధ్వర్యంలో ఎఫ్ ఎల్ సి, వారు. పి ఎం జె జె బి వై, పి ఎం ఎస్ బి వై, ఏ పీ వై,ఇన్సూరెన్స్ ల పైన అవగాహన కల్పించడం జరిగినది. ప్రతి ఒక్క ఖాతాదారులు ఇన్సూరెన్స్ చేసుకోవాలని తద్వారా కుటుంబానికి ఒక ఆర్థిక భరోసాని ఇచ్చిన వారిగా ఉంటామని బ్యాంకు ఖాతా వినియోగదారులకు రైతులకు తెలియజేశారు. కార్యక్రమంలో యాఫ్ ఐ సి నోడల్ ఆఫీసర్ కె. జగదీష్ కుమార్ , బ్రాంచ్ మేనేజర్ ఏ. శక్తి విల్ , ఫీల్డ్ ఆఫీసర్ బి. రాంబాబు ,క్యాషియర్ వి.ఉపేందర్ , జి టి ఐ డి ఎస్ ఏరియా మేనేజర్ డి. ఎలీషా వినియోగదారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.




# 'పారిశ్రామిక విద్య .. భవిష్యత్‌కు బంగారు బాట'

**మణుగూరు, విశాల భారతి:**

పారిశ్రామిక విద్య మీ భవిష్యత్తుకు బంగారు బాటని మణుగూరు సొసైటీ చైర్మన్ కురి నాగేశ్వర రావు, ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపాల్ బడుగు ప్రభాకర్ అన్నారు. శుక్రవారం మణుగూరు ప్రభుత్వ ఐటిఐ లో జరిగిన కాన్వకేషన్ డే లో వారు పాల్గొని ప్రసంగించారు. నేటి సమాజంలో ఐటిఐ పూర్తి చేసిన వారికి మంచి భవిష్యత్తు ఉందన్నారు. పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న తెలంగాణ రాష్ట్రం, పినపాక నియోజకవర్గం లో ఐటిఐ పూర్తి చేసుకున్న వారికి మంచి అవకాశాలు ఉన్నాయన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. పినపాక నియోజకవర్గం ఏజెన్సీ విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని మణుగూరులో ఐటిఐ, పాలిటెక్నిక్ సాంకేతిక పారిశ్రామిక విద్యను అందుబాటులోకి తీసుకురావడానికి నియోజకవర్గ ఎమ్మెల్యే తెలంగాణ ప్రభుత్వ విప్ రేగా కాంతారావు ఎంతో కృషి చేశారన్నారు. ఇటువంటి అవకాశాలను అందిపుచ్చుకొని నీ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలన్నారు పినపాక నియోజకవర్గం లోని బి టి పి ఎస్ సింగరేణి బిపిఎల్ హెవీ వాటర్ ప్లాంట్, నవభారత్ వంటి సంస్థలలో ఐటిఐ పూర్తి చేసిన వారికి మంచి అవకాశాలు ఉన్నాయన్నారు. అనంతరం వివిధ ట్రేడ్లో కోర్స్ పూర్తి చేసుకొని సర్టిఫికెట్లు పొందిన వారికి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐటిఐ సూపరిండెంట్ టిఎన్ జ్యోతి రాణి, ఏటీవోలు జీ కృష్ణారావు, ఎం శ్రీనివాసరావు, ఏ నరసయ్య, సీనియర్ అసిస్టెంట్ సయ్యద్ ఇఫ్తార్ సిబ్బంది పాల్గొన్నారు.

# లోకేశ్ కు స్వల్ప ఊరట

- స్కిల్ కేసులో అక్టోబర్ 4 వరకు బెయిల్
- ఫైబర్ గ్రిడ్ కేసు విచారణ వాయిదా
- అప్పటి వరకు అరెస్ట్ చేయవద్దని ఆదేశాలు
- తదుపరి విచారణ 5కు పోస్ట్ పోన్




**విశాలభారతి, ఏపీ బ్యూరో:** స్కిల్ డెవలప్ మెంట్ కేసులో టీడీపీ యువనేత నారా లోకేశ్ కు ఏపీ హైకోర్టు ముందస్తు బెయిల్ ను మంజూరు చేసింది. అక్టోబర్ 4వ తేదీ వరకు బెయిల్ ఇచ్చింది. అప్పటి వరకు లోకేశ్ ను అరెస్ట్ చేయవద్దని సీఐడీని ఆదేశించింది. తదుపరి విచారణను 5వ తేదీకి వాయిదా వేసింది. మరోవైపు ఏపీ ఫైబర్ గ్రిడ్ కేసులో నారా లోకేశ్ పెట్టుకున్న ముందస్తు బెయిల్ పిటిషన్ పై విచారణను వాయిదా వేసింది. ఈ కేసులో విచారణను అక్టోబర్ 4 వరకు వాయిదా వేస్తున్నట్టు హైకోర్టు తెలిపింది. మరోవైపు, ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో లోకేశ్ కు 41ఏ నోటీసులు ఇవ్వాలని సీఐడీని హైకోర్టు ఆదేశించిన సంగతి తెలిసిందే.



# చంద్రబాబు అరెస్టుపై భగ్గుమన్న టీడీపీ శ్రేణులు

- విడుదల చేయాలని రైతుల ట్రాక్టర్ల ర్యాలీ

**విశాల భారతి, హైదరాబాద్:** టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా కోదాడ పట్టణంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో రైతుల సహకారంతో పట్టణంలో భారీగా ట్రాక్టర్ గారి నిర్వహించారు. శుక్రవారం విష్ణు రామ్ థియేటర్ నుంచి ఆంజనేయస్వామి గుడి వరకు పట్టణంలోని మెయిన్ రోడ్డు ద్వారా ట్రాక్టర్ల ప్రదర్శన నిర్వహించారు. ఏపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినదించారు. చంద్రబాబు నాయుడును వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంటు అధ్యక్షుడు కసిరెడ్డి శేఖర్ రెడ్డి పాల్గొని మాట్లాడినారు నియంత ఆలోచనలు ఉన్నా జగన్మోహన్ రెడ్డి ప్రస్తుతం ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. సైకో మనస్తత్వం ఉన్న జగన్లో భాగంగా చంద్రబాబు నాయుడుని అక్రమంగా అరెస్టు చేశాడని ప్రపంచం దృష్టిలో ఆంధ్రప్రదేశ చులకనకు గురైనదని అన్నారు నియోజకవర్గ ఇన్చార్జ్ఓరుగంటి ప్రభాకర్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి విధానాలతో ప్రజాస్వామ్య ప్రజాతంత్ర వాదులు ఖండిస్తున్న జగన్కు బుద్ధి రావటం లేదని విమర్శించారు. చంద్రబాబు నాయుడు పై ఎన్ని అభ్యర్థులు వేసిన ముచ్చట్లో బయటికి వస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంటరీ పార్టీ ప్రధాన కార్యదర్శి హుజూర్నగర్ ఇన్చార్జి మండల వెంకటేశ్వరావు కోదాడ పట్టణ అధ్యక్షుడు జనపనేని కృష్ణారావు వేమూరి సురేష్ చిలుకూరు మండల పార్టీ అధ్యక్షులు సాతులూరి గురవయ్య నడిగూడెం పార్టీ అధ్యక్షులు దొంతగాని శ్రీనివాసరావు ఎర్ర జగదీష్ బండ్ల రమేష్ రామినేని లవ్ అయ్యా మండల కోటయ్య గౌన్ శ్రీనివాస్ గౌడ్ ఐ టి డి పి నాయకులు వివేక్ చింతల యాదయ్య హరి తదితరులు పాల్గొన్నారు.






# కష్టాల్లో ఉన్నవారికి ఝాన్సీరెడ్డి చేయూత

## పలు కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం

**పాలకుర్తి, విశాల భారతి:**

పాలకుర్తి నియోజకవర్గం తొర్రూరు మండలం మాటేడు గ్రామంలో పలు కుటుంబాలను పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఝాన్సీరెడ్డి పరామర్శించారు. మాటేడు గ్రామానికి చెందిన కొండ సారయ్య ఇటీవల చనిపోవడంతో వారి కుటుంబాన్ని , అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి నరసింహారెడ్డి ఇటీవల బైక్ ప్రమాదంలో గాయపడడంతో వారిని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. అదే గ్రామంలో ఇటీవల మరణించగా మంగమ్మ వారి కుటుంబాన్ని , తొర్రూరు మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహమ్మద్ షరీఫ్ ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ఎల్లవేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చి, ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ మండల్ ప్రెసిడెంట్ సుంచు సంతోష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, తొర్రూరు టౌన్ ప్రెసిడెంట్ సోమ రాజశేఖర్, సీనియర్ నాయకులు చిత్తలూరి శ్రీనివాస్, కాందాటి అచ్చిరెడ్డి, కాందాటి అశోక్ రెడ్డి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు జాటోత్ రవి నాయక్, బీసీ సెల్ నాయకుడు డీకొండ మధు. మండల నాయకుడు మితింటి హరీష్. మాటేడు గ్రామ పార్టీ అధ్యక్షులు నల మాస మహేష్, కానాపురం గ్రామ పార్టీ అధ్యక్షులు మై పాషా. యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# అధికారంలోకి వస్తే టీఎస్పీఎస్సీని రద్దు చేస్తాం

- బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్
- చైర్మన్, సభ్యులపై సీబీఐతో విచారణ జరుపుతాం
- యేటా అన్ని ఉద్యోగాలకు జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తాం



విశాల భారతి, హైదరాబాద్:
టీఎస్పీఎస్సీ పరీక్షా పేపర్లు లీక్ చేసి, వేల కోట్లకు అమ్ముకొని 35 లక్షల మంది నిరుద్యోగుల నోట్లో మట్టి కొట్టిన టీఎస్పీఎస్సీని పూర్తిగా ప్రక్షాళన చెయ్యాలని
బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ శుక్రవారం ఎక్స్ (ట్విట్టర్) వేదికగా స్పందించారు. జూన్ 11న టీఎస్పీఎస్సీ రెండోసారి నిర్వహించిన గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షను రద్దు చేస్తూ హైకోర్టు సింగిల్ బెంచ్,డివిజన్ బెంచ్ లు ఇచ్చిన తీర్పు టీఎస్పీఎస్సీ చైర్మెన్, సభ్యులకు చెంపపెట్టులాంటిదని వ్యాఖ్యానించారు. టీఎస్పీఎస్సీ పేపర్ల లీకేజీ సూత్రదారులు ముఖ్యమంత్రి కార్యాలయంలోనే ఉన్నారన్న ఆయన గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షకు హాజరైన వారికంటే కొత్తగా 258 ఓఎంఆర్ షీట్లను అదనంగా ఎలా వచ్చాయో టీఎస్పీఎస్సీ చైర్మన్ ఛైర్మెన్ ఇచ్చిన వివరణ పూర్తిగా సమాధానం అసంబద్ధంగా ఉందన్నారు. టీఎస్పీఎస్సీ చైర్మన్ జనార్ధన్ రెడ్డిని, సభ్యులను ప్రభుత్వం తక్షణమే ప్రభుత్వం బర్తరఫ్ చేసి,కొత్త బోర్డు సభ్యులను నియమించిన తర్వాతే టీఎస్పీఎస్సీ పరీక్షలను నిర్వహించాలని డిమాండ్ చేశారు.

# బయోమెట్రిక్‌తో వచ్చే నష్టం ఏమిటీ?

- టీఎస్పీఎస్సీ కి వైఎస్సార్టీపీ ప్రెసిడెంట్ షర్మిల సూటి ప్రశ్న



**విశాల భారతి, హైదరాబాద్:** 30 లక్షల మంది నిరుద్యోగుల జీవితాలతో టీఎస్పీఎస్సీ ఆటలాడుతుందనేది కమిషన్ ఇచ్చిన వివరణే ఒక నిదర్శనమని వైఎస్సార్ టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తెలిపారు. 'గ్రూప్ 1 పరీక్షలు ఎంత మంది రాశారో ముందొక లెక్కట, ఓఎంఆర్ షీట్స్ లెక్కిస్తే మరో లెక్కట. ఇది చాలా కామన్ అట. అర్హత లేనోళ్లకు, దొర అడుగులకు మడుగులు ఒత్తేటోళ్లకు పదవులు కట్టబెడితే కామన్ కాక మరేంటి' అని ఆమె ప్రశ్నించారు. ఇప్పటిదాకా ఏ సర్కారు పరీక్షలే పెట్టనట్లు.. ఎవరూ ఉద్యోగాలే ఇవ్వనట్లు కమిషన్ కాకమ్మ కథలు చెబుతుందని మండిపడ్డారు. ప్రశ్నాపత్రాలనే అంగట్లో సరుకుల్లా అమ్ముకున్నోళ్లకు ఓఎంఆర్ షీట్స్ తారుమారుచేయడం ఒక లెక్కనా? అని నిలదీశారు. నిజంగా బోర్డు పారదర్శకత పాటిస్తే పేపర్లు బయటకు ఎందుకు వచ్చినట్లని, ఓసారి పరీక్ష రద్దైన తర్వాత మరోసారి ఎందుకు జాగ్రత్తలు తీసుకోలేదని షర్మిల ప్రశ్నించారు. 'బయోమెట్రిక్ విధానం అమలు చేస్తే కమిషన్‌కి వచ్చిన నష్టం ఏంటి?. అన్యాయం జరిగిందని కోర్టు మెట్లు ఎక్కితే పెట్టిన పరీక్షలే న్యాయస్థానం రద్దు చేసిందంటే.. TSPSC పారదర్శకత ఏంటో అర్థమైంది. రెండు సార్లు పరీక్షలు రాసినా ఫలితం లేకపాయెనే అని కన్నీళ్లు పెట్టుకుంటున్న 2.33 లక్షల నిరుద్యోగుల గోస ఈ సర్కారుకు తగలక పోదు. తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను కాస్త.. దొరలు ప్రగతి భవన్ సర్వీస్ కమిషన్‌గా మార్చారు. నచ్చినోళ్లకు పదవులు, కావాల్సినోళ్లకు ఉద్యోగాలు ఇదే దొర తెచ్చిన బంగారు తెలంగాణ.' అని వైఎస్ షర్మిల ఎద్దేవా చేశారు.

# పిల్లుట్ల రఘును గెలిపించుకుందాం..

- విఘ్నేశ్వరుని ఆశీస్సులు అందరికీ ఉండాలి
- ఓజో ఫౌండేషన్ నియోజకవర్గ ఇన్‌చార్జి కుక్కల వెంకన్న

**గరిడేపల్లి , విశాల భారతి:**



సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం గడ్డిపల్లి గ్రామంలో గణపతి ఉత్సవాలలో భాగంగా గణేశ్ ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా నియోజకవర్గం ఇంచార్జి కుక్కల వెంకన్న పాల్గొని గణనాధుని వద్ద ప్రత్యేక పూజలు చేసిన అనంతరం మహ అన్నదానం ప్రారంభించి మాట్లాడుతూ.. విఘ్నేశ్వరుని ఆశీషులు ప్రజలందరి పై ఉండి సుఖ సంతోషాలతో జీవించాలని కోరారు. అన్నం పరబ్రహ్మ స్వరూపం అని మహా అన్నదానం కార్యక్రమం చేపట్టడం అభినందనీయమన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఓజో ఫౌండేషన్ తరుపున వినాయక విగ్రహాలు అందించడమే కాకుండా విగ్రహాల దగ్గర అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.. తమ ప్రియతమ నాయకుడు పిల్లుట్ల రఘులాగా ప్రజలకు సేవలు చేసే నాయకుడు నియోజవర్గంలో ఎవరూ లేరని, స్థానికుడిగా, నిస్వార్థ సేవకుడిగా ఒక్క అవకాశం ఇచ్చి ప్రజలందరూ, సామాన్యంలో కుటుంబంలో పుట్టిన బిడ్డగా, మధ్య తరగతిలో బాధలు తెలిసిన వాడిగా , మనందరి వాడిగా పిల్లుట్ల రఘును వినాయకుని దయతో, ప్రజల ఆశీస్సులతో ఎమ్మెల్యేగా గెలిపించాలని కుక్కల వెంకన్న మాట్లాడడం జరిగింది. ఈ అన్నదాన కార్యక్రమంలో పి ఆర్ ఓ కాకునూరు శివారెడ్డి,మండల ఇంచార్జ్ మన్నేం వేణు యాదవ్, మహేష్, రాంబాబు, ఆవులపాటి శ్రీను నక్కని నరేష్,పిల్లుట్ల సునీల్, పిల్లుట్ల సాయి బాబా, వీర్ల అంజి,తిరుపతి,గండు మధు, అజయ్,వినయ్,ఓజో ఫౌండేషన్ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

జనసేన

# కృష్ణా జిల్లాలో 5 రోజుల పాటు వారాహి యాత్ర

**విశాలభారతి, ఏపీ బ్యూరో:** జనసేన అధినేత పవన్ కల్యాణ్ నాలుగోదశ వారాహి విజయ యాత్ర కృష్ణా జిల్లాలో ఐదు రోజుల పాటు కొనసాగనుంది. ఈమేరకు జనసేన పార్టీ శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేసింది. అక్టోబరు 1వ తేదీ మధ్యాహ్నం 3గంటలకు అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో వారాహి వాహనంపై నుంచి పవన్ ప్రసంగిస్తారు. బహిరంగ సభ అనంతరం మచిలీపట్నం చేరుకుని 2, 3 తేదీల్లో వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారు. 2న కృష్ణా జిల్లా జనసేన నేతలతో సమావేశమవుతారు. 3న జనవాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజా సమస్యలపై అర్జీలు స్వీకరిస్తారు. 4న పెడన, 5న కైకలూరు నియోజకవర్గాల్లో పవన్ కల్యాణ్ పర్యటిస్తారని ప్రకటనలో పేర్కొన్నారు.

# బండి ఆఫీసుపై ఎంఐఎం శ్రేణుల దాడి

- తరిమికొట్టిన బీజేపీ కార్యకర్తలు
- కరీంనగర్‌లో ఉద్రిక్తత

**కరీంనగర్,విశాలభారతి:** బీజేపీ నేత, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కార్యాలయం వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది. శుక్రవారం కరీంనగర్‌లో సంజయ్ కార్యాలయం వద్దకు ఎంఐఎం కార్యకర్తలు భారీగా చేరుకున్నారు. ఈ సందర్భంగా బీజేపీకి, సంజయ్‌కి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సమాచారం అందుకున్న బీజేపీ కార్యకర్తలు కూడా అక్కడికి చేరుకోవడంతో ఎంఐఎం కార్యకర్తలు అక్కడి నుంచి వెళ్లిపోయారు. కాసేపటి తర్వాత మళ్లీ వచ్చిన వారు ఎంపీ కార్యాలయంపై దాడికి యత్నించారు. దీంతో సంజయ్ ఆఫీసుపై దాడికి ప్రయత్నించిన ఎంఐఎం కార్యకర్తలను బీజేపీ శ్రేణులు కర్రలతో వెంబడించాయి. విషయం తెలుసుకున్న పోలీసులు ఇరువర్గాలను అడ్డుకునేందుకు యత్నించాయి. ఎంఐఎం ర్యాలీకి ఎందుకు అనుమతి ఇచ్చారంటూ బీజేపీ నేతలు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. దీంతో కాసేపు ఉద్రిక్తత నెలకొంది. ఈ ఘర్షణ నేపథ్యంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. నగరంలో భారీగా మోహరించారు. స్వయంగా సీపీ సుబ్బారాయుడు పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు.



## జల్లేపల్లిలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

**తిరుమలాయపాలెం, విశాల భారతి:** తిరుమలయపాలెం మండల పరిధిలోని జల్లేపల్లి గ్రామ పంచాయతీ లోని ఎస్సీ కాలనీ నందు కాడెబోయిన లింగయ్య, ఇంటి నుంచి గాదరి బాబు, ఇంటి వరకు సీసీ రోడ్ల నిర్మాణ భూమి పూజ కార్యక్రమం శుక్రవారం జరిగిది ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ భాష బోయిన శైలజ, ముఖ్య అతిథిగా హాజరై భూమిపూజ కొబ్బరి కాయ కొట్టి సి సి రోడ్ నిర్మాణ పనులు ప్రారంబించినారు. జల్లేపల్లి ఉప సర్పంచ్, టిఆర్ఎస్ తిరుమలాయపాలెం మండల పార్టీ అధ్యక్షులు భాషబోయిన వీరన్న మాట్లడుతూ గడిచిన 20 ఏళ్లుగా ఎప్పుడూ జరగని గ్రామ అభివృద్ధి ఈ 5 సంత్సరాలుగా బాగా జరిగిందని, స్తానిక ఎమ్మెల్యే కందాల ఉపెందరెడ్డి, ఎంపి నామా నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ, తాత మధు, తదితర ప్రజాప్రతినిదుల సహాకారంతో డిసెంబర్ లోపు గ్రామంలోని పూర్తి స్థాయిలో సిసి రోడ్స్ ఏర్పాటు జరుగుతాయని వీరన్న తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ని గుర్తించి మరియేకసారి బిఆర్ఎస్ పార్టీనీ, కేసిఆర్ నీ ఆశీర్వదించలి అని వీరన్న కోరారు. ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు, అనపర్తి దర్గయ్య , గాదరి బాబు, వార్డ్ మెంబర్ వెంకన్న, లపంగి రాములు, కాడబోయిన లింగన్న, , దారా సైదులు, గాదరి లింగయ్య, వెంకన్న, జీ సాయి, నవీను, ఈడబోయిన నాగేష్, అల్లి సురేష్, రాచకొండ నాగేష్, పందిరి ఈరన్న, పులిగుజ్జు నరసింహా, ఇండ్ల రమేష్, చింతల భద్రయ్య, సంకర్ బోయిన ఎల్లయ్య , జల్లేపల్లి యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మండల కాంగ్రెస్ అధ్యక్ష పదవిపై జోరుగా చర్చ

- **మారం వేణుగోపాల్ రెడ్డి నియమించాలని డిమాండ్**



**శాలిగౌరారం, విశాలభారతి :**శాలిగౌరారం మండలంలో ఇటీవల కాంగ్రెస్ పార్టీలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవిపై చర్చ విస్తృతంగా కొనసాగుతోంది. ఇటీవల కొత్త మండల పార్టీ అధ్యక్షుడిగా సమరం రెడ్డిని నియమించినట్లు ప్రస్తుతం మండల పార్టీ అధ్యక్షుడు అన్నెబోయిన సుధాకర్ ను జిల్లా ఉపాధ్యక్షులుగా పదోన్నతి కల్పిస్తూ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్ నాయక్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా మండలంలో కాంగ్రెస్ పార్టీలో పెద్ద చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుత మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అన్నెబోయిన సుధాకర్ ఇటీవల మాట్లాడుతూ మండల పార్టీ అధ్యక్ష మార్పు గురించి సమాచారం లేకుండా వ్యక్తిగతంగా కొంతమంది కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి నియామక పత్రాన్ని తెచ్చుకున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతంతో పాటు గత తొమ్మిదేండ్లుగా మండలంలో ప్రతి కార్యక్రమాన్ని ఏఐసీసీ, టీపీసీసీ, డీసీసీ ఇచ్చిన కార్యక్రమాలను అమలు చేస్తూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటున్న సుధాకర్ ను సంప్రదించకుండా అధ్యక్ష మార్పు ఏంటని ఆయన బహిరంగంగానే ప్రశ్నించారు. కొంతమంది వర్గంగా తయారై సమరం రెడ్డికి మద్దతు ప్రకటించారని సమరం రెడ్డి మండల పార్టీ అధ్యక్షుడుగా నియామకం తర్వాత మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మధ్య చర్చకు దారి తీసింది. కొంతమంది కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సమరం రెడ్డిని అన్నెబోయిన సుధాకర్ ను సమన్వయం చేసే మూడవ వ్యక్తిని సీనియార్టీ ప్రకారంగా అనుభవం ఉన్న వ్యక్తిని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షునిగా నియమించాలని కాంగ్రెస్ శ్రేణులు చర్చించుకుంటున్నారు. మండల పరిధిలోని గురుజాల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మారం వేణుగోపాల్ రెడ్డిని నియమించి ఇద్దరినీ సమన్వయం చేసే వ్యక్తిగా మండల పార్టీ అధ్యక్షులుగా నియమిస్తే పార్టీ బలోపేతంతో పాటు అన్ని విధాలుగా బాగుంటుందని కాంగ్రెస్ పార్టీలోని రెండు వర్గాల వారు చర్చించుకుంటున్నారు.



## సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం అధ్యక్షునికి సన్మానం

**సైదాపూర్, విశాల భారతి:**సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం మండల అధ్యక్షునిగా ఎన్నికైన సోమవారం గ్రామానికి చెందిన పైడిమల్ల తిరుపతి గౌడ్ ను మండల కేంద్రంలో సర్పంచ్లు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ.. సర్వాయ పాపన్న గీత కార్మిక సంఘం అధ్యక్షునిగా ఎన్నికైన తిరుపతి గౌడ్ కు శుభాకాంక్షలు తెలిపారు. సర్వాయి పాపన్న పోరాటపటిమను అందిపుచ్చుకొని మండలంలోని గీతా కార్మికుల కోసం, వారి సంక్షేమం కోసం పాటుపడాలని కోరారు. నేడు గీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడుతూ సర్వాయి పాపన్న గుట్టలను కాపాడే విధంగా ముందుకు పోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం గౌరవ అధ్యక్షులు చందా శ్రీనివాస్, అధ్యక్షులు కాయిత రాములు స్థానిక నాయకులు, మ్యాకల మల్లారెడ్డి, పిన్ రెడ్డి సందీప్ రెడ్డి, తదితరులు ఉన్నారు.



## నేడు గీత కార్మిక సంఘం ర్యాలీని విజయవంతం చేయాలి

**సైదాపూర్, విశాల భారతి:**మండల కేంద్రంలో కొత్త బస్టాండ్ ఆవరణలో శుక్రవారం సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు పైడిమల్ల తిరుపతి గౌడ్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. నేడు జరగబోయే సర్వాయి పాపన్న గుట్టల పరిరక్షణ కోసం హుజూరాబాద్ లో జరగబోయే ర్యాలీని విజయవంతం చేయలని కోరారు. మండలం నలుమూలల నుంచి వచ్చిన గౌడ సంఘం అధ్యక్షులు, పర్యావరణ పరిరక్షణ సమితి అధ్యక్షులు, రాష్ట్ర సమితి తరపున వచ్చిన సర్వాయి పాపన్న గీత పారిశ్రామిక సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు వీరగోని పెంటయ్య గౌడ్, రాష్ట్ర అధ్యక్షులు సింగం సత్తన్న గౌడ్, గౌరవ అధ్యక్షులు కలర్ సత్తన్న గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు పైడిపల్లి రవీందర్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి, ఏరుకొండ సుధీర్ కుమార్, కొండ మల్లయ్య గౌడ్, వెన్కెపల్లి అధ్యక్షులు తాళ్లపల్లి తిరుపతి గౌడ్, దొనికన రమేష్ గౌడ్, పెరుమాండ్ల రాజబాబు గౌడ్, దొనికెన వేణుగోపాల్ గౌడ్, దాసరపు సదానందం గౌడ్, పంతంగి రమేష్ గౌడ్ ఆకుల రమేష్ గౌడ్, గున్నాల కృష్ణమూర్తి గౌడ్, ఆనగోని బిక్షపతి దొనికనా లింగయ్య, పైడిపల్లి రమేష్, గుర్రం రామస్వామి పర్యావరణ పరిరక్షణ సమితి అధ్యక్షులు మండల జంపయ్య మాధవ్ స్వామి తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ సీనియర్ నాయకులకు టికెట్ కేటాయించాలి

- **కనుమరుగయ్యే నాయకులకు టికెట్ ఇవ్వద్దు**
- **నియోజకవర్గ నేత సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి లేదా సీనియర్ నాయకులకు సిటు కేటాయించాలి**
- **కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని కోరిన నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తలు**



ఆమనగల్లు, విశాల భారతి:కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మెచ్చిన, ప్రజల మనసు గెలిచిన నిజమైన సేవకునికి టికెట్ ఇవ్వాలని పలువురు సీనియర్ కాంగ్రెస్ నేతలు తెలిపారు. శుక్రవారం ఆమనగల్లు మండల కేంద్రలో నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలువురు మాట్లాడుతు కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపు ఉన్నారని, కేవలం ప్రజలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మెచ్చిన నాయకునికి బి ఫారం ఇస్తే చాలు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయడం ఖాయమన్నారు. అందరికీ ఆమోదయమైన వ్యక్తికి టికెట్ ఇస్తే ప్రతి కాంగ్రెస్ కార్యకర్త, పార్టీపై అభిమానం ఉన్న ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పనిచేస్తారన్నారు. కాంగ్రెస్ అధిష్టానం కార్యకర్తలను గౌరవించి నిత్యం అందుబాటులో ఉండే వ్యక్తికి, ప్రజల కోసం సేవ చేసే వ్యక్తికి బీఫామ్ ఇవ్వాల్సిందిగా కోరుతున్నామన్నారు. కల్వకుర్తి నియోజకవర్గ కార్యకర్తలు అభిప్రాయం సేకరించి టికెట్ కేటాయించాలని, అధిష్టానాన్ని నియోజకవర్గ కార్యకర్తలు కోరుతున్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నియోజకవర్గంలో నాయకులు ఉన్నారని, ఇతర పార్టీల నేతల నుండి వస్తున్న నేతలకు టికెట్ కేటాయించి పార్టీ కార్యకర్తలను అయోమయనికి గురవుతారని, కార్యకర్తల నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించి సీనియర్ నాయకులకు టికెట్ కేటాయించే నిర్ణయం తీసుకోవాలన్నారు. కల్వకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పార్టీ బలోపేతానికి, కార్యకర్తల సమన్వయనికి చాలా కృషి చేశారాని ప్రజల్లోకి పార్టీని బలోపేతానికి కృషి చేస్తూ అనేక కార్యక్రమాలు చేశారాని అన్నారు. అధిష్టానం మరోసారి పునరావృతం చేసుకొని సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి టికెట్ కేటాయించాలన్నారు. లేదా సీనియర్ కాంగ్రెస్ నాయకులకు టికెట్ కేటాయిస్తే మద్దతు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు మంగ్లీ రాములు,మాజీ సర్పంచ్,రచ్చ శ్రీరాములు,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అండెకార్ రాజశేఖర్, శ్రీనివాస్ రెడ్డి,జహంగీర్ పాషా,కొప్పు రాఘవేందర్,జయపాల్ నాయక్, గోవింద్, రామస్వామి,లాలు నాయక్, రాములు, రాజు, మల్లేష్,మేడిగడ్డ మల్లేష్, రాజ్ కుమార్, నవీన్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.



## క్రిస్టియన్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా మాణిక్యాల శ్రీనివాస్

**బాల్కొండ, విశాల భారతి:**క్రిస్టియన్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా బాల్కొండ నియోజకవర్గం భీమ్‌గల్ మండల బాబానగర్ గ్రామానికి చెందిన మాణిక్యాల శ్రీనివాస్ ను నియమించారు. నియమక పత్రాన్ని రాష్ట్ర మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా మాణిక్యాల శ్రీనివాస్ మాట్లాడుతూ నాకు ఇంత గొప్ప అవకాశం కల్పించిన పెద్దలు తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రాజేశ్వర్ రావు, క్రిస్టియన్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోహన్ బాబు, దైవ జనులు సిన్హా, బిషప్, జోనాథన్ లకు ఆయన హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ మధుశేఖర్, కోటపాటి నరసింహ నాయుడు, నియోజకవర్గ సీనియర్ ఫాస్టర్ షద్రక్, ఆనంద పాల్, అన్ని చర్చ్ ల ఫాస్టర్ లు పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులు

**బాల్కొండ, విశాల భారతి:**బాల్కొండ నియోజకవర్గం భీమ్‌గల్ మండలం పల్లికోండ గ్రామ ప్రభుత్వ పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్స్ నెట్ బాల్ పోటీలకు ఎంపికయ్యారు. ఇటీవలే జరిగిన జిల్లా స్థాయి పోటీలో చక్కటి ప్రతిభ కనబరిచిన తనుశ్రీ, పూజిత్, బాలకృష్ణ రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. వారిని పాఠశాలకు చెందిన సిబ్బంది, గ్రామస్థులు సన్మానించారు. ఈ నెల 30 నుండి అక్టోబర్ 02 వరకు సికింద్రాబాద్ లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలో పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనురాధ, ఎస్ఎంసి చైర్మన్ గంగాధర్, సర్పంచ్ యమున గంగారాం, ఎంపిటిసి కృష్ణ, ఉప సర్పంచ్ ప్రశాంత్, విడిసి చైర్మన్ గణేష్, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు పూర్తి



**ధర్పల్లి, విశాల భారతి:**ధర్పల్లి గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో గణేష్ నిమజ్జనం కోసం చెరువు వద్ద మరమ్మత్తులు చేపట్టామని గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మెన్ అర్గుల రాజేశ్వర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం గణేష్‌నిమజ్జనం కోసం అన్ని ఏర్పాట్లు విలేజ్ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టి, వసతులు సమకుర్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విడిసి చైర్మన్, కమిటీ సభ్యులు పాము నారాయణ తదితరులు పాల్గొన్నారు.



## గృహలక్ష్మి ప్రొసిడింగ్ కార్డులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**నారాయణఖేడ్, విశాల భారతి:**కంగ్టి మండలం కేంద్ర పరిధిలో వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు గృహలక్ష్మి ప్రొసీడింగ్ సర్టిఫికెట్స్ ను నారాయణఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి అందజేశారు. వివిధ గ్రామాలలో మొత్తం 237 మంది లబ్ధిదారులకు సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సంగీత వెంకట్ రెడ్డి, జెడ్పిటిసి లలిత ఆంజనేయులు, మండల పార్టీ అధ్యక్షుడు గంగారాం, గ్రామ పార్టీ అధ్యక్షుడు యాదవరావు పాటిల్, వివిధ గ్రామాల సర్పంచ్లు ఎంపీటీసీలు, గ్రామ అనుబంధ సంస్థ సంఘాలు, గ్రామ వార్డు మెంబర్లు,గృహలక్ష్మి లబ్ధిదారులు మహిళలు, పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు ఉన్నారు.



## కుల సంఘాల భవనాలకు శంకుస్థాపన

**బాల్కొండ, విశాల భారతి:** ఇటీవలే రాష్ట్ర మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మంజూరు చేసిన కుల సంఘాల భవనాలకు భీమ్‌గల్ మండలం బిఆర్ఎస్ నాయకులు ఎంపిపి ఆర్మూర్ మహేష్, జెడ్పీటీసీ చౌట్ పల్లి రవి, మండల అధ్యక్షుడు దొనకంటి నర్సయ్య శుక్రవారం చేంగల్ గ్రామంలో శంకుస్థాపన చేశారు. మున్నూరు కాపు సంఘం 5లక్షల వ్యయం, గురడి రెడ్డి సంఘం 4.50లక్షల వ్యయం, దేవాంగ సంఘం 4.50లక్షల వ్యయం, కురుమ సంఘం 6లక్షల వ్యయం, ఎర్ర గొల్ల సంఘం 5లక్షల వ్యయంతో నిర్మించబోయే కుల సంఘాల భవనాల శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసిఆర్ ఆశీర్వాదంతో మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి బాల్కొండ నియోజకవర్గాన్ని వేల కోట్లతో అన్ని విధాల అభివృద్ధి చేశానని అన్నారు. రైతుబంధు, రైతు బీమా, 24గంటల ఉచిత కరెంటు, ఫించన్లు ఇలా ఎన్నో సంక్షేమ పథకాలు రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తుందని తెలిపారు. నియోజకవర్గాన్ని అని విధాల అభివృద్ధి చేసిన మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మళ్ళీ గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో చేంగల్ సర్పంచ్ కటకం చిన్నారెడ్డి,ఉపసర్పంచ్ నాతి శోభన్ గౌడ్, టిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బురికి చిన్న గంగాధర్ గౌడ్,టిఆర్ఎస్ పార్టీ మహిళా మండల అధ్యక్షురాలు నాతి లావణ్య పాల్గొన్నారు.

## కల్వకుర్తి నియోజకవర్గం అభివృద్ధి జైపాల్ యాదవ్ తోనే సాధ్యం



**ఆమనగల్లు, విశాల భారతి :**బిఆర్ఎస్ పార్టీ తన ప్రభంజనాన్ని సృష్టించి తెలంగాణ రాష్ట్రంలో మూడవ సారి అధికారాన్ని తిరిగి కైవసం చేసుకుంటుందని, కల్వకుర్తి నియోజకవర్గం అభివృద్ధి జైపాల్ యాదవ్ తోనే సాధ్యం అవుతుందని ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోటగిరి యాదవ్ అన్నారు. పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న సీఎం కేసీఆర్ నాయకత్వంలో ఈసారి ప్రజలంతా కలిసి అత్యధిక మెజార్టీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందన్న విశ్వాసాన్ని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ రాష్ట్రంలో చేపట్టిన సంక్షేమ పథకాలను చూసి ఇతర రాష్టాల ప్రజలు కూడా మా రాష్ట్రంలో ఇలాంటి పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేయడం అందరికీ తెలిసిన విషయమేనని అన్నారు. కేటీఆర్ ఆధ్వర్యంలో ఐటీ రంగం ఎంతో పురోగతి సాధించిందని ఈ సందర్భంగా అన్నారు. కెసిఆర్ అడుగు జాడల్లో కల్వకుర్తి నియోజకవర్గంను అన్ని రంగాలలో మునుపు ఎన్నడూ లేనివిధంగా అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతూ అభివృద్ధి చేస్తున్న శాసన సభ్యులు గుర్క జైపాల్ యాదవ్ గెలుపు తథ్యం అని జ్యోస్యం చెప్పరు. గులాబీ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక మంత్రిత్వ శాఖలో కీలక హోదాలో జైపాల్ యాదవ్ ఉంటారని కొనియాడారు.



## ఆశా కార్యకర్తల నిరవధిక సమ్మె

**ధర్పల్లి, విశాల భారతి:**తమ న్యాయమైన డిమాండ్ లు నెరవేర్చాలంటూ శుక్రవారం ధర్పల్లి మండల కేంద్రంలో ఆశా కార్యకర్తలు గత ఐదు రోజుల నుండి నిరవధిక సమ్మె నిర్వహిస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ధర్పల్లి తాసిల్దార్ బి .మాలతి, ఎంపీపీ నల్లసారిక రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆశ పిట్ల స్వప్న మాట్లాడుతూ.. కెసిఆర్ ప్రభుత్వం ఆశ వర్కర్లను చిన్న చూపు చూడడం సరికాదని.. కరోనా సమయంలో వారి ప్రాణాలను లెక్కచేయకుండా ప్రజలకు సేవ చేశారని తెలిపారు. గ్రామాలలో గర్భిణీలు, చిన్నపిల్లల కోసం ఆశ కార్యకర్తలు ప్రతినిత్యం నిరంతరం కృషి చేస్తూ పనిచేస్తున్నారని అలాంటి వారికి గుర్తింపు ఇవ్వకపోవడం శోచనీయమని అన్నారు. పక్క రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ లో ఆశా వర్కర్లకు నెల జీతం 18 వేల రూపాయలు ఇస్తుంది. అలాగే తెలంగాణలో ఎందుకు ఇవ్వలేకపోతున్నారని ప్రశ్నించారు. పిఎఫ్, ఈఎస్ఐ వర్తింపచేయాలి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ కార్యకర్తలు పిట్ల స్వప్న, నిరీక్షణ, కల్యాణి, సుజాత, లావణ్య,సావిత్రి ,రమ,సత్య గంగు,లక్ష్మి,లావణ్య,మమత,సుకన్య,కృష్ణవేణి,రూపకల,జమున, వివిధ గ్రామాల ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.





## అంగన్వాడీల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

**ఆమనగల్లు, విశాలభారతి:** అంగన్వాడీల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని శుక్రవారం ఆమనగల్లు పట్టణంలో అంగన్వాడీలు భిక్షాటన చేసి తమనిరసన తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ తమ ఉద్యోగాలను ప్రభుత్వం వెంటనే పర్మినెంట్ చేసి నెలకు 26000 వేతనం ఇవ్వాలని, ఉద్యోగ భద్రత, గ్రాట్యుటీ కల్పించి రిటైర్మెంట్ బెనిఫిట్.. టీచర్లకు 10 లక్షలు, హెల్పర్లకు ఐదు లక్షలు చెల్లించి రిటైర్మెంట్ వయస్సు 60 సంవత్సరాలు నిర్ణయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు పద్మ, అలివేలు, రాజ్యలక్ష్మి, సంధ్య, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.



## మాజీ సర్పంచ్ ను పరామర్శించిన పట్లోల చంద్రశేఖర్ రెడ్డి

**నారాయణఖేడ్, విశాల భారతి:** నాగల్ గిద్ద మండల గోందేగావ్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ శాంతప్ప స్వామి వారం క్రితం బైక్ ప్రమాదంలో గాయపడిన విషయం తెలుసుకొని పట్లోల చంద్రశేఖర్ రెడ్డి వారి స్వగృహంలో అతని యోగక్షేమలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయనకి ధైర్యం చెప్పరు. ఇందులో డీసీసీ ప్రధాన కార్యదర్శి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భోజి రెడ్డి, సర్పంచ్ లు గుండెరావ్ పాటిల్, అనిల్ పాటిల్, pacs వైస్ చెర్మన్ అంజిరెడ్డి నిరంజన్, బాస్వరాజ్, దేవారెడ్డి మాజీ సర్పంచ్ తదితరులు పాల్గొరు

## బాల్కొండ అసెంబ్లీ ఎన్ఎస్యూఐ నూతన బాధ్యతలు వీరికే

**బాల్కొండ, విశాల భారతి:** బాల్కొండ నియోజకవర్గంలోని భీమ్‌గల్, బాల్కొండ, ఏర్గట్ల, మోర్తాడ్ ఎన్ఎస్యూఐ మండలల నూతన అధ్యక్షులు, వర్కింగ్ ప్రెసిడెంట్ లను బుధవారం రాష్ట అధ్యక్షుదు బల్మూర్ వెంకట్, జిల్లా అధ్యక్షుదు వేణురాజ్ ప్రకటించారు. ఈ సందర్భంగా బాల్కొండ నియోజకవర్గ ఎన్ఎస్ యూఐ అధ్యక్షుదు అరుగుల అక్షయ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రానున్న ఎన్నికలో గెలవబోతుందని అన్నారు. బాల్కొండ ఎన్ఎస్ యూఐ నిరంతరం గెలుపు కోసం కష్ట పడుతుందని తెలిపారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు, వర్కింగ్ ప్రెసిడెంట్ లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. బాల్కొండ మండల అధ్యక్షుదుగా వి.రవీంద్ర, వర్కింగ్ ప్రెసిడెంట్ గా అల్లోట్



సిద్దార్థ, భీమ్‌గల్ మండల అధ్యక్షులుగా మూల పవన్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ గా మగ్గిడి వికాస్, ఏర్గట్ల మండల అధ్యక్షుడుగా రాంపల్లి రాహుల్, మోర్తాడ్ మండల అధ్యక్షుడుగా తోపారం నీరజ్ లను నియమించడం జరిగిందన్నారు.

## బిజెపి నూతన ఇంచార్జి రంగారెడ్డిని సత్కరించిన సంగప్ప

**నారాయణఖేడ్, విశాల భారతి:** సంగారెడ్డి జిల్లా బిజెపి నూతన ఇంచార్జిగా నియమితులైన జే.రంగారెడ్డిని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి సంగప్ప శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. రంగారెడ్డి మార్గదర్శకత్వంలో సంగారెడ్డి జిల్లాలో బిజెపి బలపడుతుందన్న ఆశాభావాన్ని సంగప్ప వ్యక్తం చేశారు. నారాయణఖేడ్ లోని సాయిబాబా లోటస్ ఫంక్షన్ హాల్ లో జరిగిన మండల ఇన్చార్జిల సమావేశంలో జిల్లా అధ్యక్షుడు నరేందర్ రెడ్డితో సహా పార్టీ అసెంబ్లీ కన్వీనర్ రజనీకాంత్, మాజీ ఎమ్మెల్యే విజయపాల్ రెడ్డి, పార్టీ సీనియర్



నాయకులు మారుతి రెడ్డి, నగేష్ యాదవ్, సుధాకర్, సాయిరాం, మండలాల అధ్యక్షులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు



## సోమారం గ్రామంలో ఘనంగా వినాయక నిమజ్జనం

**సైదాపూర్, విశాల భారతి:** కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండల పరిధిలోని సోమారం గ్రామంలో బజరంగ్ యూత్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు బుధవారం వినాయక నిమజ్జనం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రతి యేటా బజరంగ్ యూత్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు గ్రామంలోని నీటి శుద్ధీకరణ కేంద్రం వద్ద వినాయక విగ్రహాన్ని నెలకొల్పి ఘనంగా నవరాత్రులు జరుపుకుని గ్రామ ప్రధాన వీధుల గుండా ఊరేగించి పూజలు నిర్వహించి కాకతీయ కాలువలో నిమజ్జనం చేస్తారు. గ్రామ ప్రజలందరూ భక్తి శ్రద్ధలతో ఇంటిల్లిపాదిగా పిల్లా పాపలతో ఐక్యతతో నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు. వినాయక విగ్రహానికి గ్రామ సర్పంచ్ పైడిమల్ల సుశీల తిరుపతి గౌడ్, సైదాపూర్ ఎస్సై జన్ను ఆరోగ్యం టెంకాయ కొట్టి ముందుగా నిమజ్జన కార్యక్రమం ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో పైడిమల్ల తిరుపతి గౌడ్, దాసరపు సదానందం వీరగొని మహేందర్, వీరగోని సదానందం, పైడిమల్ల కుమారస్వామి, బజరంగ్ యూత్ నాయకులు భరద్వాజ, భూమేష్, ప్రవీణ్, అఖిల్, రోహిత్, ఆగస్త్య, రఘువరన్, మణికంఠ, గణేష్, హరీష్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## స్కీం వర్కర్ల డిమాండ్లను పరిష్కారించకపోతే వచ్చే ఎన్నికలలో ప్రభుత్వానికి బుద్ధి చెప్తాం

- సిఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్




బాల్కొండ, విశాల భారతి: సమ్మెలో పెట్టిన డిమాండ్ల పరిష్కారంపై ప్రభుత్వం తక్షణమే దృష్టి పెట్టాలని, లేక పోతే రాబోయే ఎన్నికల్లో ప్రభుత్వాన్నికి బుద్ధి చెప్తామని సిఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్ అన్నారు. శుక్రవారం బాల్కొండ నియోజకవర్గం భీమ్‌గల్, కమ్మర్ పల్లి, మోర్తాడ్ మండల కేంద్రంలో తమ న్యాయమైన డిమాండ్ల సాధనకు నిరవధిక సమ్మె చేస్తున్న అంగన్వాడీ టీచర్స్, మినీ టీచర్స్, హెల్పర్స్, ఆశా వర్కర్లు, మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మె శిబిరాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్న భోజనం పథకాలలో పని చేస్తున్న కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడం లేదని అన్నారు. గౌరవ వేతనం ఇస్తూ, కార్మికులతో వెట్టి చాకిరి చేయిస్తున్నారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల పట్ల అత్యంత బాధ్యతగా వ్యవహరిస్తున్నరని, ప్రభుత్వానికి చెందిన ప్రతి సర్వేని చేయడంతో పాటు, కేంద్ర స్థాయిలో అనేక అవార్డులు రావడానికి స్కీం వర్కర్ల కృషి ఎనలేనిదని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్కీం వర్కర్ల రాష్ట్ర నాయకత్వాన్ని చర్చలకు పిలిచి సమ్మె డిమాండ్లు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు మోహన్, అంగన్వాడి యూనియన్ జిల్లా నాయకులు దేవ గంగు, జ్యోతి, ప్రమీల, గంగాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




## మత్స్యకారులు ఆర్థికంగా ఎదగాలన్న లక్ష్యంతోనే కేసీఆర్ చేప పిల్లల పంపిణీ

- ఉచిత చేప పిల్లల పంపిణీలో ఎంపీపీ కొత్త వినీత రెడ్డి

**చిగురుమామిడి, విశాల భారతి:** మత్స్యకారులు ఆర్థికాభివృద్ధి చెందాలన్న లక్ష్యంతోనే ముఖ్యమంత్రి కేసీఆర్ మత్స్యకారులకు చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారని ఎంపీపీ కొత్త వినీత రెడ్డి అన్నారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో ఎంపీపీ కొత్త వినీత రెడ్డి, జిల్లా మత్స్య అభివృద్ధి అధికారి విజయ్ కిరణ్ కర్ తో కలిసి మత్స్యకారులకు ఉచిత చేప పిల్లలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మీడియాతో మాట్లాడారు గ్రామాల్లోని మత్స్యకారుల కుటుంబాలు ఆర్థికంగా మెరుగుపడాలన్న లక్ష్యంతోనే ముఖ్యమంత్రి కేసీఆర్ ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నారన్నారు. జిల్లా అధికారి విజయ్ కిరణ్ కర్ మాట్లాడుతూ చిగురుమామిడి మండలంలో 12లక్షల చేప పిల్లలు పంపిణీ చేయాల్సి ఉండగా, మొదటి మొదటి రోజు 6లక్షలు చేప పిల్లల పంపిణీ చేసినట్లు చెప్పారు. రెండవ రోజు 6లక్షల చేప పిల్లలను పంపించేస్తామని చెప్పారు. మత్స్యకారులు ఉచిత చేప పిల్లలను సద్వినియోగం చేసుకొని ఆర్థిక అభివృద్ధి చెందాలని వారు కోరారు. రవ్వులు, బోచ్చ, బంగారు తీగ మూడు రకాల చేప పిల్లలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల అధ్యక్షులు చెరుకు సంజీవ్, మామిడి సంపత్, గుళ్ల బాలయ్య, రెడ్డి రాజయ్య, జక్కుల బాబు, మత్స్యకారులు కీసర రాజ్ కుమార్, మామిడి రాజు, గూడ సతీష్, పొన్నం వెంకటరాజయ్య, పొన్నం బాలయ్య, మల్లం సదానందం, తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థినిలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి

- జడ్పిటిసి అనురాధ పత్య నాయక్

**ఆమనగల్లు, విశాల భారతి :** విద్యార్థినిలు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని రంగారెడ్డి జిల్లా సాంఘిక సంక్షేమ స్టాండింగ్ కమిటీ చైర్మన్, జెడ్పిటిసి అనురాధ పత్య నాయక్ అన్నారు. ఆమనగల్లు పట్టణంలోని బాలికల ఎస్టి హాస్టల్ ఆశ్రమ పాఠశాలలో శుక్రవారం వన్డే వన్ వర్డ్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అనురాధ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలికలు అన్ని రంగాల్లో రాణించేల ప్రభుత్వం ప్రోత్సహం అందిస్తున్నదని, వాటిని అందిపుచ్చుకుంటు ఉన్నతంగా రాణించాలని కోరారు. విద్యార్థులకు ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని జిల్లా స్టాండింగ్ కమిటీ సమావేశంలో మాట్లాడి సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. వన్ డే వన్ వర్డ్ కార్యక్రమంలో భాగంగా రీడింగ్ పుస్తకాలు, నోట్ బుక్స్, హాస్టల్ వార్డెన్ రామచంద్రయ్యతో కలిసి విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ పూసల భాస్కర్, యూత్ ప్రెసిడెంట్ వద్దే వెంకటేష్, విటయిపల్లి రమేష్, లండం యాదయ్య, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



## క్రీడలతో విద్యార్థులకు మానసిక ఉల్లాసం

- ఎంపీపీ నల్లా నాగిరెడ్డి

**పాలకుర్తి, విశాల భారతి:** పాలకుర్తి మండలం చెన్నూరు జడ్పీహెచ్ ఎస్ ఉన్నత పాఠశాలలో 67వ ఎస్ జి ఎఫ్ ఐ మండల స్థాయి క్రీడలను పాఠశాల ఇంఛార్జి ప్రధానోపాధ్యాయురాలు జేతృతా అధ్యక్షతన ఎంపీపీ నల్లా నాగిరెడ్డి మహాత్మ హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు గంటా రవీందర్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు, అనంతరం వారు మాట్లాడుతూ "విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలతో శారీరక దృఢత్వం మానసిక ఒత్తిడిని తగ్గించి మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తుందని త్వరలోరాష్ట్ర స్థాయి టోర్నమెంట్ క్రీడలను కూడా మన దగ్గర జరిగేటట్లు మంత్రి దయాకర్ రావు చే ఇక్కడ ఏర్పాటు చేస్తామని అన్నారు అనంతరం గంటా రవీందర్ టోర్నమెంట్ ఆటలకు సంబంధించిన షీల్డు బహుమతులు క్రీడా డ్రస్సులు విద్యార్థులకు అందజేశారు. ఈ టోర్నమెంట్ లో కబడ్డీ ఖోఖో వాలీబాల్ ఆటలు అండర్ 14 అండర్ 17 విద్యార్థిని విద్యార్థుల ఎంపిక కొరకు మండల స్థాయి లో 12 హైస్కూల్స్ మూడు రెసిడెన్షియల్ స్కూల్స్ 8 ప్రైవేట్ హైస్కూల్స్ విద్యార్థులు హాజరయ్యారు, ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పుస్కురు పార్వతీ రాజేశ్వరరావు ఎంపీటీసీ కళింగ రావు ఎఫ్ఎసిఎస్ వైస్ చైర్మన్ కారుపోతుల వేణు మాజీ హెచ్ఎం పోతుగంటి నర్సయ్య ఎస్ఎంసి చైర్మన్ ఎండి అబ్బాస్ కారుపోతుల వెంకటయ్య జంపాల అంజయ్య ఎండి నాసర్ ఎస్ జిఎఫ్ ఐ సెక్రెటరీ కూటికంటి శ్రీనివాస్ పిడిలు పిఈటిలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## అధికారులను నిలదీసిన రైతులు

**నారాయణఖేడ్, విశాల భారతి:** నారాయణాఖేడ్ నియోజకవర్గంసిర్గాపూర్ మండల్ నల్లవాగు ( సుల్తాన్ బాద్ )లో గత నెల రోజులుగా చివరి ఆయా కట్టు వరకు నీరు అందక పోవడంతో శుక్రవారం పనులు పర్యవేక్షణకి వచ్చిన ఇరిగేషన్, డిప్యూటీ అధికారులను చివరి ఆయకట్ట మార్ది, ఇంద్రనగర్ గ్రామాలకు సంబంధించిన రైతులు నిలదీశారు.




## చెవిలో పూలు పెట్టుకొని నిరసన తెలిపిన మధ్యాహ్న భోజన కార్మికులు

**ధర్పల్లి, విశాల భారతి:** మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ధర్పల్లి మండలంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయం ముందు మధ్యాహ్న భోజన కార్మికులు తమ చెవిలో పువ్వులు పెట్టుకుని ప్రభుత్వంపై నిరసన తెలిపారు. కార్మికురాలు పావని మాట్లాడుతూ.. నేటికీ పది రోజులవుతున్న ప్రభుత్వం పట్టించుకోవడంలేదని, దున్నపోతు మీద వాన పడ్డట్లు వ్యవహరిస్తునట్లు ఉందని వారు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వము మధ్యాహ్న భోజన పథకాన్ని నీరు కాల్చే విధంగా ప్రవర్తిస్తున్నది. ఇక్కనైన ప్రభుత్వం దిగివచ్చి తమ సమస్యలు పరిష్కరించాలని కార్మికులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లతా, పావని, శారద, కవిత, సత్య గంగు, సునీత, లత కార్మికులు పాల్గన్నారు.



## నరేంద్ర మోడీ బహిరంగ సభకు భారీగా తరలి రావాలి

**ఆమనగల్లు, విశాల భారతి:** అక్టోబర్ 1వ తేదీన మహబూబ్ నగర్ జిల్లా భూత్పూర్ లో జరగనున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బహిరంగ సభని విజయవంతం చేయాలని భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా జాతీయ నాయకులు గోలీ మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు కండే హరిప్రసాద్ అన్నారు. ఆమనగల్లు పట్టణంలో విలేకరుల సమావేశం నిర్వహించి వారు మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గంలో అన్ని మండలాల నుంచి భారీ ఎత్తున జన సమీకరణ చేసి బహిరంగ సభను విజయవంతం చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజల స్వచ్ఛందంగా మోడీ సభకు తీసుకురావాలని తద్వారా సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమములో భారతీయ జనతా పార్టీ నాయకులు కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వంశీధర్, చైర్మన్ రాంపాల్ నాయక్, వైస్ చైర్మన్ దుర్గయ్య, సర్పంచ్ నర్సింహా రెడ్డి, నియోజకవర్గ కో ఇన్చార్జి గోరటి నర్సింహా, మండల అధ్యక్షులు లక్ష్మణ రావు, కౌన్సిలర్లు విజయ్ కృష్ణ, దివ్య శ్రీకాంత్ సింగ్ నాయకులూ ఎర్రవోల్లు శ్రీను కేక్, శ్రీను, రాఘవేందర్, గణేష్, శివశంకర్, వెంకటేష్, రాజశేఖర్, శివ తదితరులు పాల్గొన్నారు.




## హెల్త్ క్యాంప్ బ్రోచర్ ప్రారంబించిన ఎమ్మెల్యే

**నారాయణఖేడ్, విశాల భారతి:** హోప్ హాస్పిటల్ న్యూరో, కార్డియాక్ సంబంధిన దవాఖాన వారు నేడు గ్రామములోని హనుమాన్ మందిరం లంక ( దొవ్వుర్ హనుమాన్ లోంక), మానుర్ మండలం యందు మెగా హెల్త్ క్యాంప్ ఉచితంగా నిర్వహించనున్నారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు జరుగు కార్యక్రమం ప్రారంభించాలని.. అట్టి ఉచిత హెల్త్ క్యాంప్ బ్రోచెర్ ను శాసన సభ్యులు మహా రెడ్డీ భూపాల్ రెడ్డి ప్రారంబించారు. వారితో పాటుగా వరంగల్ జిల్లా MLC పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, దవాఖాన డాక్టర్లు, బచేపల్లీ సర్పంచ్ బాపు రాజ్, మండల రైతూ సమన్వయ కమిటీ అధ్యక్షుడు దుర్గరెడ్డి, PACS చైర్మెన్, సంగారెడ్డి గ్రామస్తులు ఉన్నారు.



# ఉచిత పశువైద్య శిబిరం

**జఫర ఘడ్, విశాల భారతి :** జనగామ జిల్లా జఫర్గడ్ మండలంలోని ఓబులాపురం గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనైనది. ఈ శిబిరంలో జఫర్ ఘడ్ మండల పశువైద్యాధికారి డా.పి. మౌనిక, ఉప్పుగల్ పశు వైద్యాధికారి డా.కే. శ్రీనాథ్ 69పాడి పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్సలు చేసి ఉచితముగా మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. అనంతరం పశువులకు నట్టల నివారణ మందులు వేశారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర సూపర్వైజర్ వై.రాజేశ్వర్ రావు గోపాల మిత్రలు సి.ఎచ్.నగేష్,ఎన్. రమణాచారి జి.రాజు, కే. లచ్చయ్య ,గ్రామస్తులు పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సమరం రెడ్డికి మద్దతుగా ఉంటాం

**శాలిగౌరారం, విశాలభారతి:** శాలిగౌరారం మండలంలో మెజార్టీ కాంగ్రెస్ నాయకుల నిర్ణయం మేరకే మండల అధ్యక్ష పదవి సమరం రెడ్డికి ఇవ్వడం జరిగిందని బీసీలంతా కూడా సమరం రెడ్డిని బలపరిచారని ఎలాంటి అపోహాలు నమ్మవద్దని మాదారం ఎంపీటీసీ నోముల జనార్ధన్ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా నోముల జనార్ధన్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా సమరం రెడ్డిని మండలంలోని మెజార్టీ కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు కార్యకర్తల మేరకే నిర్ణయించడం జరిగిందని , మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయడమే లక్ష్యం తప్ప ఎలాంటి వర్గ విభేదాలు లేవని పార్టీ నిర్ణయం మేరకే నడుచుకుంటామని తెలిపారు.



మండల పార్టీ అధ్యక్షులు సమరం రెడ్డికి సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు.



# ఎన్ఎస్‌యూఐ మండలాధ్యక్షుడిగా యుగేందర్

**తొర్రూరు, విశాల భారతి:** నేషనల్ స్టూడెంట్ యూనియన్ ఆఫ్ ఇండియా (ఎన్.ఎస్.యు.ఐ) తొర్రూరు మండల అధ్యక్షుడిగా మండలంలోని హరిపిరాల గ్రామానికి చెందిన వల్లపు యుగేందర్ యాదవ్ ను నియమిస్తూ శుక్రవారం రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్ ఉత్తర్వులు జారీ చేశారు. శుక్రవారం ఎన్.ఎస్.యు.ఐ జనగామ జిల్లా అధ్యక్షుడు చిలువేరు అభి గౌడ్ ను వల్లపు యుగేందర్ మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వల్లపు యుగేందర్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో మండల అధ్యక్షుడిగా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్, జనగామ జిల్లా అధ్యక్షుడు చిలువేరు అభిగౌడ్,పాలకుర్తి నియోజకవర్గ అధ్యక్షుడు హరగోపాల్, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి, మండల పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్ సారథ్యంలో జనగామ జిల్లా అధ్యక్షుడు అభి గౌడ్ ఆధ్వర్యంలో జనగామ జిల్లాలో ఎన్.ఎస్.యు.ఐ చాలా బలంగా ఉందని,అలాంటి ఆర్గనైజేషన్లో పని చేయడం చాలా సంతోషంగా ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు.రాబోయే కాలంలో విద్యార్థుల పక్షాన ఉంటూ వారి సమస్యలపై పోరాడతామన్నారు.రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తామని తెలిపారు.ఈ సమావేశంలో యువజన కాంగ్రెస్ హరిపిరాల గ్రామ అధ్యక్షుడు షేక్ హైమద్ పాషా, వల్లపు ముఖేష్,మణి,విష్ణు తదితరులు పాల్గొన్నారు.



# రైతుల పితామహుడు ఎంఎస్ స్వామినాథన్

- **రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సత్యనారాయణ**

**నడిగూడెం, విశాల భారతి:** రైతుల పితామహుడు ఎంఎస్ స్వామినాథన్ అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఎమ్మెస్ స్వామినాథన్ చిత్రపటానికి పూలమాల లేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతుల కొరకు స్వామినాథన్ కమిషన్ ఆధ్వర్యంలో వేసిన కమిటీకి ఆయన సారథ్యం వహించి రైతులకు ఉపయోగపడే ఎన్నో సిఫారసులను కేంద్ర ప్రభుత్వానికి అందించారని అవి నేటికీ అమలు కావటం లేదని ఆయన ఆవేదన వెలిబుచ్చారు. ఆహార అభివృద్ధిలో భారత్ స్వయం సమృద్ధి చెందేందుకు స్వామినాథన్ ఎంతో కృషి చేశారని, భారత వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులను తీసుకొచ్చారని, నూతన వరి, గోధుమ వంగడాలు ను సృష్టించి ఆహార అభివృద్ధికి ఎనలేని సేవలందించారని ఆయన కొనియాడారు. ఈనాటికీ వ్యవసాయంలో స్వామినాథన్ కమిటీ సిఫారసులు అమలు చేయాలని రైతు సంఘాలు, ప్రజా సంఘాలు, వామపక్ష పార్టీలు, డిమాండ్ చేస్తున్నాయన్నారు .ఈ కార్యక్రమంలో దేవరంగుల వీరన్న, తిరుమలి, శ్రీరాముల వీరయ్య, కొండ దుర్గారావు, శ్రీరాముల వెంకన్న, కొల్లు రామారావు, బండారు నరసయ్య, శ్రీరాముల వెంకన్న, కొరట్ల ప్రసాద్,సలీం,వెంకన్న, సైదులు, లక్ష్మారెడ్డి, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ ఎస్ పార్టీ కి శ్రీనివాస్‌గౌడ్ రాజీనామా

**విశాల భారతి, నల్గొండ:** కనగల్ మండలం చెట్ల చెన్నారం కి చెందిన బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు అప్పల శ్రీనివాస్ గౌడ్, పగిడిమర్రి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సీత నాగరాజు ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి వైఖరికి బీ ఆర్ ఎస్ పార్టీ మండల నాయకుల ఒంటెత్తు పోకడలకి బెదిరింపులకి నిరసనగా బీ ఆర్ ఎస్ పార్టీ కి శుక్రవారం రాజీనామా చేశారు. బీసీ బిడ్డ స్థానిక నాయకుడు పిల్లి రామరాజు యాదవ్ చేస్తున్న సహాయ కార్యక్రమాలకి ఆకర్షితులై వారి నాయకత్వాన్ని బలపరిచేలా వారి వెంటనే నడుచుటకి సమయం ఆసన్నమైనది అని నిర్ణయం తీసుకున్నారు.అలాగే ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహుజనులు అంత ఏకం నల్గొండ కోట మీద రామరాజు యాదవ్ గారిని గెలిపించాలని పిలుపునిచ్చారు.



# మత్స్యకారుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి

**తొర్రూరు, విశాల భారతి:** మత్స్యకారుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య అన్నారు. పట్టణంలోని పెద్ద చెరువులో జిల్లా మత్స్యశాఖ అధికారి అల్లు నాగమణి, వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి తో కలిసి చైర్మన్ చేప విత్తనాలను వదిలారు. చైర్మన్ మాట్లాడుతూ.. మత్స్యకారుల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ ఎంతో ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఉచిత చేప పిల్లల పంపిణీని చేపడుతున్నారని పేర్కొన్నారు. ఈ పథకం ఫలితాలు ప్రతి మత్స్యకార కుటుంబానికి చేరుతుందన్నారు. అర్హులైన ప్రతి మత్స్యకారుడికి సొసైటీలో సభ్యత్వం ఇచ్చేలా ప్రత్యేక డ్రైవ్‌లు ఏర్పాటు చేస్తామని సూచించారు. చేపల వంటకాలను ప్రజలకు చేరువ చేసేందుకు జిల్లా కేంద్రాల్లో ఫిష్ ఫుడ్ ఔట్‌లెట్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపాలన్నదే సీఎం కేసీఆర్ లక్ష్యమన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ఉచితంగా చెరువుల్లో చేప పిల్లలు వదలడంతో పాటు సబ్సిడీపై వలలు, వాహనాలను అందజేస్తున్నట్లు పేర్కొన్నారు.జిల్లా మత్స్యశాఖ అధికారి నాగమణి మాట్లాడుతూ.తొర్రూరు మండలంలోని 16 సొసైటీల పరిధిలోని చెరువుల్లో 17.70 లక్షల చేప పిల్లలను వదిలామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 4.24 కోట్ల చేప విత్తనాలను వదులుతున్నామని, ఇప్పటివరకు 2 కోట్ల చేప పిల్లలను వదిలినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు చిల్లా సహదేవ్, డీఎఫ్ సీఎస్ చైర్మన్ కొత్తూరు రమేష్ ముదిరాజ్, అలువాల సోమయ్య, సొసైటీ అధ్యక్షుడు శంకరబోయిన యాకన్న, ఉపాధ్యక్షుడు గంధం చంద్ర మూర్తి, నాయకులు ఉపేందర్, రవి, మల్లయ్య, గూబ రాము, రెడ్డబోయిన మహేష్ తదితరులు పాల్గొన్నారు.





# కళాకారులకు డప్పులు, దుస్తులు పంపిణీ చేసిన సర్పంచ్ సుశీల

**సైదాపూర్, విశాల భారతి:** మండలంలోని సోమారం గ్రామ సర్పంచ్ పైడిమల్ల సుశీల తిరుపతి గౌడ్ సొంత డబ్బులతో గ్రామానికి చెందిన 12 మంది డప్పు కళాకారులకు డప్పులు, దుస్తులు, గజ్జలు సైదాపూర్ ఎస్సై జన్ను ఆరోగ్యం చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ మేరకు ఎస్ఐ ఆరోగ్యం డప్పు కళాకారులకు అభినందించారు.



# పేద బిడ్డల అభివృద్ధికి కృషి చేయాలి

**తొర్రూరు, విశాల భారతి:** పేద బిడ్డల విద్యాభివృద్ధికి ప్రధానోపాధ్యాయులు కృషి చేయాలని ఎంప్లాయిస్ వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు గొడిశాల నగేష్ తెలిపారు.ఇటీవల హెచ్ఎంలుగా పదోన్నతులు పొందిన ఏ. విజయ్ కుమార్ ( చిట్యాల ఉన్నత పాఠశాల), ఏ. శ్రీనివాస్ రెడ్డి( నిజామాబాద్ జిల్లా గోన్ గొప్పుల యూపీఎస్), వై. నర్సిరెడ్డి ( నిజామాబాద్ జిల్లా చల్లగరిగే హైస్కూల్) లను ఎంప్లాయిస్ వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘనంగా సత్కరించారు.కార్యక్రమ కోఆర్డినేటర్ రాయిపల్లి యాకయ్య పర్యవేక్షణలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో నవీన్ మాట్లాడారు. ఉపాధ్యాయులు ఉద్యోగులకు బదిలీలు, పదోన్నతులు సహజమేనని, ఏ ప్రాంతంలో పనిచేసినా మంచి పేరు తెచ్చుకోవాలని కోరారు. వేరే జిల్లాలకు పదోన్నతి పై వెళ్లిన అక్కడి పరిస్థితులను ఆకలింపు చేసుకొని విద్యార్థులకు ఉత్తమ సేవలు అందించాలని కోరారు. విద్యార్థులను ఉత్తమ మానవ వనరులుగా తయారు చేయాలని కోరారు. అనంతరం హెచ్ఎం విజయ్ కుమార్ కుమారుడు అభిరామ్ ఎంబీబీఎస్ సీటు సాధించగా ఆ విద్యార్థిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో వాలీబాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శంకర్, కోశాధికారి ఫణీంద్ర, సలహాదారులు ఉపేందర్ రెడ్డి, జోగు వెంకన్న, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు గండి సతీష్, చెడుపాక ఐలయ్య అసోసియేషన్ సభ్యులు ఊడుగుల మధుకర్, కొమ్మనబోయిన వెంకన్న, రంజాన్, ఆడెపు రవికుమార్, దర్గా హుస్సేన్, మధుసూదన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, గొడిశాల రఘు, రాపాక విజయ్, గుర్రం వెంకన్న, గొట్టిముక్కుల శ్రీనివాస్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, సురేందర్, లింగమూర్తి, వేల్పుల వెంకటయ్య, వెంకటేశ్వర్లు, రవీందర్, లక్ష్మయ్య, సురేష్, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# మధ్యాహ్న భోజన వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

- **కాంగ్రెస్ నాయకుడు మందడి ఇజ్రాయిల్**

**తిరుమలాయపాలెం, విశాల భారతి:** తిరుమలాయపాలెం మండల కేంద్రంలో శుక్రవారం మధ్యాహ్న భోజన వర్కర్ల దీక్షకు దీక్ష శిబిరంలో సంఘీభావం తెలిపిన కాంగ్రెస్ పార్టీ జిల్లా కాంగ్రెస్ నాయకులు మందడి ఇజ్రాయిల్, వారు మాట్లాడుతూ ఎంతో కాలంగా పెండింగ్లో ఉన్న బిల్లులను ఇవ్వని కారణంగా మధ్యాహ్నం భోజనం కార్మికులు అప్పులు చేసి వంటలు వండి పిల్లల్లకు కడుపు నింపి వారు ఎంతో ఆనందించారు. కిరణం షాపు యజమానులు ఇబ్బందులు పెట్టినాసరే పిల్లలకు భోజనం చేయడం జరిగింది. తక్షణమే వారికి పాత బకాయిలు చెల్లించాలని పెంచిన జీతాలను సకాలంలో చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక అందరి కష్టాలు తీరుతాయని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉండేటి ధర్మరాజు, నూకతొట్టి సాల్మన్, రాజు, వేల్పుల అశోక్, బైరి మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సునీతకు హైకోర్టు జరిమానా అవాస్తవం..


- **న్యాయవాది ఎంఏ రహీం**



**భువనగిరి టౌన్, విశాల భారతి :** ఆలేరు ఎంఎల్ఏ, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి కి తెలంగాణా హైకోర్టు జరిమానా విధించిదని చెప్పడం వాస్తవం కాదని,తప్పుడు ఆరోపణలు మాత్రమే అని న్యాయవాది ఎం ఏ రహీం అన్నారు. హైకోర్టు న్యాయస్థానం 10 వేల జరిమానా విధించారని ప్రసార మాధ్యమాలు,కథనాలు రావడం పై ఆమె తరపున వాదిస్తున్న న్యాయవాది ఎంఏ రహీం శుక్రవారం విలేఖరుల సమావేశంలో మాట్లాడారు.2018 లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో ఆలేరు ఎంఎల్ఏ, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి ఎన్నికల కమిషన్ కు తన ఆస్తులు వివరాలను అఫిడవిట్ లో తప్పుగా చూపెట్టారని సాయిని సతీష్ కుమార్ అనే వ్యక్తి 2019 లో హై కోర్టులో కేసు వేయడం, అతడు చనిపోయిన తరువాత కాంగ్రెస్ పార్టీ కి చెందిన బోరెడ్డి అయోధ్యరెడ్డి అదే కేసులో ఇంప్లిమెంట్ అయ్యి హైకోర్ట్ 10 వేల జరిమానా విధించారని తప్పుడు ప్రచారం సరైన పద్ధతి కాదన్నారు. కోర్టులో ఇంకా కేసు నడుస్తున్నా,తుదిదశకు రాకున్నా,పెండింగ్ లో ఉన్న కేసు పట్ల అర్థరహిత ఆరోపణలు చేసి తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు..ఎన్నికలలో పోటీ చేసేటప్పుడు ఖచ్చితంగా పూర్తి ఆస్తుల వివరాలు సమర్పించాల్సి ఉంటుందని లేకపోతే స్క్రూటినిలో అనర్హత వేస్తారని తెలుసుకోవాలని,తన క్లయింట్ గొంగిడి సునితమహేందర్ రెడ్డి ఆమె ఆస్తులని గజం తో సహా ఎన్నికల కమీషన్ కు సమర్పించారని చెప్పారు.తెలంగాణ ఉద్యమం లో క్రియాశీలక పాత్ర పోషించి నియోజకవర్గ ప్రజల ఆశీస్సులు పొంది రెండు పర్యాయాలు ఎంఎల్ఏగా విజయం సాధించిన ఆమె పై కక్షపూరితంగా వ్యవహరించడం సిగ్గుచేటని విమర్శించారు.ఎంఎల్ఏ గా,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ గా ప్రజలలో సుస్థిర స్థానం సంపాదించిన ఆమె ముచ్చట గా మూడవ సారి గెలుపు దిశగా ఉండటంతో ఓర్వలేని ఈ ఆరోపణలను ఖండిస్తున్నామని చెప్పారు.కాంగ్రెస్ పార్టీ కి బోరెడ్డి అయోధ్య రెడ్డి ఎంఎల్ఏ గొంగిడి సునిత మహేందర్ రెడ్డి పై చేస్తున్న నిరాధారమైన తప్పుడు ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు. అదే విధంగా తప్పుడు ప్రచారం పై కోర్ట్ ఆఫ్ కంటెమ్ప్ట్ తో పాటుగా పరువు నష్టం దావా కూడా అయోధ్యరెడ్డి పై వేస్తున్నామని తెలిపారు.ఖచ్చితంగా హై కోర్టు పై పూర్తి విశ్వాసం నమ్మకం తమకు ఉందని కేసును గెలిచి ఎంఎల్ఏ గొంగిడి సునితమహేందర్ రెడ్డి పై ఆరోపణలు ఆధారం లేనివని నిరూపిస్తామని చెప్పారు.

# ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

**రామన్నపేట, విశాల భారతి:** రామన్నపేట పట్టణంలో వివిధ కార్యక్రమాలు శంకుస్థాపనలు చేయుటకు విచ్చేసిన మంత్రి హరీష్ రావు కి తెలంగాణ ఉద్యమ ఫోరం రాష్ట్ర మైనార్టీ సెల్ కన్వీనర్ ఎస్ కే చాంద్ వినతి పత్రం అందజేశారు చేశారు. తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు కృషి చేయాలని సంక్షేమ పథకాలలో 20 శాతం కోట ఉద్యమకారులకు కేటాయించాలని ఆర్థికంగా వెనుకబడిన ఉద్యమకారులకు డబుల్ బెడ్ రూమ్ రైలు బస్సు ఉచితపాసులు ఇవ్వాలని నామినేటె పథకాలలో ఉద్యమకారులకు ప్రాధాన్యత కల్పించాలని తెలంగాణ రాష్ట్ర ఉద్యమ ఫోరం రాష్ట్ర మైనార్టీ సెల్ కన్వీనర్ ఎస్కే చాంద్ వినతి పత్రంలో పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ గంగాపురం యాదయ్య బొడ్డుపల్లి లింగయ్య బోయపల్లి బిక్షం ,ఎండి లతీఫ్ బెడిద లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.



# బీటీ రోడ్డు వేయండి సారూ..

**నడిగూడెం, విశాల భారతి :** మండల పరిధిలోని రత్నవరం నుండి ఆకుపాముల గ్రామం వరకు 9 కి.మి రహదారి అధ్వానంగా మారింది. గుంతలమయంగా వున్న రోడ్డుని దాదాపు 8 నెలల క్రితం కొత్తగా వేయడము కోసం తవ్వి కంకర డస్ట్ పరిచారు. తర్వాత కాంట్రాక్టర్ పని చేయక పోవడవల్ల కంకర తేలీ ప్రయాణీకులు ఇబ్బంధి పడుతున్నారు. కాని అధికారులు అటువైపు కూడా చూడడం లేదు. రోడ్డు నిర్మాణానికి 4 నెలల క్రితం కంకర పరిచారు కానీ బీటీ వేయడం మరిచారు. దీంతో రహదారి గుంతల మయంగా మారి, కంకర తేలి ప్రమాదకరంగా తయారైంది. ఈ రహదారి మీదుగా నిత్యం రత్నవరం, చాకిరాల, శ్రీరంగాపురం, రామాపురం, ఇ.కె. పేట, తెల్లబల్లి, కోదండరామపురం గ్రామాల ప్రజలు రాకపోకలు కొనసాగిస్తుంటారు. రహదారి అధ్వానంగా మారడంతో ప్రజల రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు. సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి బీటీ రహదారిని పూర్తిచేయాలని ప్రజలు కోరుతున్నారు.





# గణేశ్ ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలి

- **బీఆర్ఎస్ నాయకుడు మేకల గంగరాజు**

**నడిగూడెం, విశాలభారతి :** గణేష్ ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలని మంచి పంటలు పండి అందరూ సుఖ సంతోషాలతో జీవించాలని బిఆర్ఎస్ నాయకులు మేకల గంగరాజు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో యంగ్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో తోట బజారులో నవరాత్రులు పూజలు అందుకున్నటువంటి వినాయకుని లడ్డు ని లక్కీ డ్రా ద్వారా మేకల గంగరాజు నవీన దంపతులు సొంతం చేసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు అన్ని పండుగలను కుల మతాలకు అతీతంగా సోదర భావంతో జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు స్థానిక ప్రజలు ప్రజా ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# రైజింగ్ యూత్ ఆధ్వర్యంలో వినాయక నిమజ్జనం

**శాలిగౌరారం, విశాలభారతి:** శాలిగౌరారం మండలం ఊట్కూరు గ్రామంలోని రైజింగ్ యూత్ ఆధ్వర్యంలో వినాయకుని నవరాత్రి ఉత్సవాలను ముగించుకుని శుక్రవారం వినాయకుడి నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా రైజింగ్ యూత్ నిర్వాహకులు మాట్లాడుతూ వినాయకుని ఆశీస్సులు గ్రామ ప్రజలందరికీ ఉండే విధంగా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ప్రతినిత్యం ప్రత్యేక పూజలను నిర్వహించి ఘనంగా వినాయకునికి వీడ్కోలు పలికేందుకు పెద్ద ఎత్తున గ్రామంలోని భక్తులు పాల్గొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైజింగ్ యూత్ సభ్యులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## షూటింగ్ పూర్తి చేసుకున్న భగవంత్ కేసరి

గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, సక్సెస్ ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో రూపొందుతున్న యూనిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'భగవంత్ కేసరి' దసరా కానుకగా విడుదలకు సిద్ధమవుతోంది. ఇదీలావుండగా సినిమా షూటింగ్ పూర్తయింది. భగవంత కేసరి ప్రయాణం ఒక క్లిప్‌లో చూపించారు పూజా కార్యక్రమం నుండి, నిర్మాణ పనులకు సంబంధించిన కీలకమైన వివరాలను వీడియోలో చూపించారు. ప్యాషినేట్ టీమ్ 8 నెలల పాటు తీవ్రంగా శ్రమించారు . 24 అద్భుతమైన ప్రదేశాలలో, 12 మాసివ్ సెట్లలో షూటింగ్ జరిగింది. బాలకృష్ణ కొన్ని పవర్ ప్యాక్డ్ డైలాగ్‌లు చెబుతున్నట్లు కూడా వీడియోలో ఉంది. “కలిసి మాట్లాడతా అన్నా కదా, అంతలోనే మందిని పంపాలా... గ్రౌండ్ ఫ్లోర్ బలిసిందా బే...” అంటూ గూండాలను హెచ్చరించారు. బాలకృష్ణ చెప్పిన చివరి డైలాగ్ “బ్రో... ఐ డోంట్ కేర్” మొండి స్వభావాన్ని తెలియజేస్తుంది. అనిల్ రావిపూడి, బాలకృష్ణను మునుపెన్నడూ లేని క్యారెక్టర్‌లో ప్రెజెంట్ చేస్తున్నారు. గెటప్ కూడా పూర్తిగా కొత్తగా వుంది. సాల్ట్ అండ్ పెప్పర్ లుక్ లో బాలకృష్ణ కనిపిస్తారు. ఎస్‌ఎస్ థమన్ అద్భుతమైన స్కోర్ విజువల్స్ కు బలం చేకూర్చింది. ఇటీవలే గణేష్ చతుర్థి వేడుకల్లో సంచలనంగా మారిన గణేష్ సాంగ్ తో ఈ సినిమా మ్యూజికల్ ప్రమోషన్ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఆ పాటలో బాలకృష్ణ, శ్రీలీల కలిసి డ్యాన్స్ చేయడం కన్నుల పండువగా ఉంది. సాహు గారపాటి, హరీష్ పెద్ది ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు, ఇందులో బాలకృష్ణ సరసన కాజల్ అగర్వాల్ కథానాయికగా నటిస్తోంది. జాతీయ అవార్డు విన్నర్ అర్జున్ రాంపాల్ ఈ చిత్రంతో టాలీవుడ్‌లోకి అడుగుపెడుతున్నారు.

## డిసెంబర్ 22న ‘సలార్ పార్ట్ 1 సీజ్ ఫైర్’



ప్రభాస్ ప్రశాంత్ నీల్ కాంబోలో రాబోతోన్న ‘సలార్ పార్ట్ 1 సీజ్ ఫైర్’ సినిమా రిలీజ్ డేట్‌ను హోంబలే ఫిల్మ్స్ ప్రకటించింది. భారీ మాస్ యాక్షన్‌తో తెరకెక్కిన సలార్ సినిమా డిసెంబర్ 22న థియేటర్లలోకి రాబోతోందని నిర్మాణ సంస్థ ప్రకటించింది. సలార్ టీజర్ రిలీజ్ చేసినప్పటి నుంచి ఈ సినిమాలోని యాక్షన్ సీక్వెన్స్, సినిమా మీద అంచనాలు తారాస్థాయికి చేరాయి. సలార్ ప్రపంచాన్ని ఎప్పుడెప్పుడు చూస్తామా? అని ఆడియెన్స్ ఎదురుచూడసాగారు. హోంబలే సంస్థ ఇప్పుడు ఆడియెన్స్‌కు అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్ ఇచ్చేందుకు రెడీగా ఉంది. వరుసగా సినిమాలను ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతోంది. యువ, కాంతారా 2, రఘు తాత, రిచర్డ్ ఆంటోని, కేజీయఫ్ 3, సలార్ పార్ట్ 2, టైసన్ వంటి సినిమాలతో ముమ్ముందు ప్రేక్షకులను థ్రిల్ చేయబోతోంది. క్రిస్మస్ సీజన్‌లో సలార్ సినిమాను రిలీజ్ చేయడంతో ప్రేక్షకుల్లోనూ భారీ అంచనాలు నెలకొన్నాయి. రిలీజ్ డేట్ పోస్టర్‌ను చూసి ప్రభాస్ ఫ్యాన్స్ ఫుల్ ఖుషి అవుతున్నారు. పాన్ ఇండియా స్టార్, డార్లింగ్ ప్రభాస్ ఈ పోస్టర్‌లో బీభత్సం సృష్టించినట్టుగా కనిపిస్తోంది. ఒళ్లంతా రక్తం నిండిపోయింది. ప్రతినాయకులను వేటాడి వెంటాడినట్టుగా అనిపిస్తోంది. ప్రభాస్ చేతిలో కత్తి, ఒంటికి అంటిన రక్తం చూస్తేనే ఈ సినిమాలో ఎలాంటి యాక్షన్ సీక్వెన్స్ ఉండబోతోన్నాయో అర్థం అవుతోంది.



## చంద్రబోస్‌కి ఘనంగా సన్మానం



జాతీయ అంతర్జాతీయ ఖ్యాతి గడించిన ప్రముఖ గేయ రచయిత చంద్రబోస్ ని ఘనంగా సత్కరించాలని ప్రముఖ సినీ నటుడు శ్రీ ప్రదీప్ గారి ఆధ్వర్యంలో I FLY STATION నిర్ణయించింది. ఈ నెల 30 న సాయంత్రం 5:30 ని.లకు హైదరాబాద్‌లోని శిల్పకళావేదిక లో కార్యక్రమం జరగనుంది. చంద్రబోస్ రచించిన గీతాల గురించి వారే స్వయంగా తమ మనసులోని మాటలను తెలియజేస్తూ , ఆ పాటను ప్రముఖ గాయనీ గాయకులు గీతామాధురి దీపు పి వివిఎస్ రోహిత్, సత్య యామిని, అతిథి భావరాజు, సాయి చరణ్ లతో పాడించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ఎందరో ప్రముఖులు హాజరు కానున్నారు వారిలో మురళీ మోహన్ , హీరో శ్రీకాంత్, సంగీత దర్శకురాలు శ్రీలేఖ, రచయిత రామ జోగయ్య శాస్త్రి, ప్రముఖ దర్శకుడు అనిల్ రావిపూడి, ఐఏఎస్ ఆఫీసర్ ఇంతియాజ్ పాల్గొంటారు.

## ఊహకందని మలుపులతో మై నేమ్ ఈజ్ శృతి

దేశముదురు సినిమాతో తెలుగు చిత్రసీమలో అరంగేట్రం చేసిన హన్సిక అనతికాలంలోనే అగ్రకథానాయికగా గుర్తింపును సొంతం చేసుకున్నది. పలు సూపర్ హిట్ చిత్రాల్లో నాయికగా నటించిన ఆమె కథానాయికగా నటిస్తున్న లేడీ ఓరియెంటెడ్ చిత్రం మై నేమ్ ఈజ్ శృతి శ్రీనివాస్ ఓంకార్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. వైష్ణవి ఆర్ట్స్ పతాకంపై బురుగు రమ్య ప్రభాకర్ నిర్మాత. నిర్మాణానంతర పనులను జరుపుకుంటోన్న ఈ చిత్రం త్వరలోనే విడుదల కానుంది. తాజాగా ఈ చిత్రం నుంచి పోరాటం పోరాటం అనే లిరికల్ వీడియోను విడుదల చేసింది చిత్రయూనిట్. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ కష్ణకాంత్ రచించిన ఈ పాటకు మార్క్ కె రోబిన్ సంగీతం అందించగా, రాహుల్ సిప్లిగంజ్, హారిక నారాయణన్, సత్య యామిని ఆలపించారు. ఇప్పటి వరకు రానటువంటి ఓ విభిన్నమైన కాన్సెప్ట్ తో రూపొందుతున్న ఈ చిత్రంలో ప్రతి సన్నివేశం ఎంతో ఉత్కంఠభరితంగా వుంటుంది. సినిమాలో వుండే ట్విస్ట్ లు అందరిని కట్టిపడేస్తాయి. చివరి వరకు ఎవరి ఊహకందని కథాంశమిది. తప్పకుండా చిత్రం అన్ని వర్గాల వారిని అలరిస్తుందనే నమ్మకం వుంది‘ అన్నారు. త్వరలోనే విడుదల తేదీని ప్రకటిస్తామని, కొత్తదనం కోరుకునే ప్రతి ఒక్కరికి మా చిత్రం తప్పకుండా నచ్చుతుందని నిర్మాత తెలిపారు.





## బ్లాక్ లుక్‌లో మైండ్ బ్లాక్

కృతి సనన్ పరిచయం అవసరం లేదు. టాలీవుడ్ లో మహేష్- ప్రభాస్- నాగచైతన్య లాంటి క్రేజీ స్టార్ల సరసన కథానాయికగా నటించింది ఈ బ్యూటీ. 1 నేనొక్కడినే- ఆదిపురుష్- దోచేయ్ చిత్రాలలో అద్భుత నటనతో యూనిక్ స్టార్ అని నిరూపించింది. కృతి ఇప్పుడు గణపత్ సినిమాతో అభిమానుల ముందుకు వస్తోంది. ఈ చిత్రంలో టైగర్ ష్రాఫ్ కథానాయకుడు. మోస్ట్ అవైటెడ్ యాక్షన్ థ్రిల్లర్ గణపత్ టీజర్ ఇంతకుముందే విడుదలై అంతర్జాలంలో దూసుకెళుతోంది. టైగర్-కృతి జంట గతంలో హీరోపంతిలో స్క్రీన్‌ను షేర్ చేసుకున్నారు. ఈ జంట ఆన్-స్క్రీన్ కెమిస్ట్రీ ఎలక్ట్రిఫైయింగ్ అంటూ అభిమానులు కితాబిచ్చారు. ఇప్పుడు గణపత్ లో ఈ జంట పూర్తి యాక్షన్ మోడ్ లో స్పెషల్ గా కనిపిస్తోంది. ముఖ్యంగా కృతి సనోన్ నాన్ చాక్ తిప్పుతూ యాక్షన్ క్వీన్ ని తలపిస్తోంది. టీజర్ లో కృతి యాక్షన్ బ్లాక్ మైండ్ బ్లాక్ చేసిందని చెప్పాలి. ఇటీవల గణపత్ ప్రచారంలో బిజీ అయిపోయిన కృతి సోషల్ మీడియాల్లో వేడెక్కించే ఫోటోషూట్లను షేర్ చేస్తోంది. తాజాగా మరోసారి మైండ్ బ్లాక్ చేసే డిజైనర్ లుక్ లో కనిపించింది. బ్లాక్ కలర్ థై స్లిట్ లెదర్ కోట్ లో కిల్లర్ లేడీని తలపిస్తోంది. తాజా ఫోటోషూట్ అంతర్జాలాన్ని వేగంగా చుట్టేస్తోంది. నటన పరంగా తనదైన యూనిక్ నెస్ తో కృతి పరిశ్రమలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకుంది. ఆకట్టుకునే అందం.. అద్భుత నటన.. ఫ్యాషన్ సెన్స్ తో కృతి ఎప్పుడూ యువతరంలో హాట్ టాపిక్ గా మారుతోంది. తాజా లుక్ అభిమానులను ఫ్యాషన్ ప్రియులను ఆశ్చర్యానికి గురి చేసింది. సినిమా ప్రమోషనల్ ఈవెంట్స్‌లో కృతి అసాధారణ డ్రెస్సింగ్ సెన్స్‌ని చూసి మరోసారి ఆశ్చర్యపోయాం! అంటూ కామెంట్ చేస్తున్నారు. బ్లాక్ లెదర్ మిడి డ్రెస్‌లో చాలా స్పెషల్ గా కనిపించిందంటూ కితాబిచ్చేస్తున్నారు. నిజానికి బ్లాక్ లుక్ అనేది ఎప్పుడూ ప్రత్యేకమైనది. వారాంతపు పార్టీకి వెళ్లాలనుకున్నా లేదా రెడ్ కార్పెట్ ఈవెంట్ కి సిద్ధమవ్వాలన్నా బ్లాక్ లుక్ చాలా ప్రత్యేకంగా ఉంటుందని ఫ్యాషన్ డిజైనర్స్ సూచిస్తారు. నలుపు అనేది స్థిరంగా సురక్షితమైన ఎంపిక. కృతి ధరించిన బ్లాక్ లెదర్ డ్రెస్ ధర రూ. 63000.

## జెర్సీ ఫేమ్ శ్రద్ధ శ్రీనాథ్ కలియుగం



తెలుగు, తమిళ, కన్నడ, మలయాళం భాషల్లో త్వరలో కలియుగం అనే సినిమా రిలీజ్ కాబోతోంది. జెర్సీ ఫేమ్ శ్రద్ధ శ్రీనాథ్ కాంతార ఫేమ్ కిషోర్ ఈ సినిమాలో పోటాపోటీగా నటించారు. ఈ సినిమా ఇప్పటివరకూ భారతీయ సినీ ఇండస్ట్రీ లో తెరకెక్కని అద్భుతమైన కథతో హర్రర్ థ్రిల్లర్ జోనర్ లో తెరకెక్కనుంది. 2064 సంవత్సరంలో ఈ మానవాళికి ఏమవుతుంది ఎలాంటి మార్పులు సంభవిస్తాయి? అనే విషయాలను ఆధారంగా చేసుకుని ఇండియా లోనే మొట్టమొదటిసారిగా పోస్ట్ అపోకలిప్స్ కాన్సెప్ట్ తో ఈ సినిమాను నిర్మింప చేశారు. భారీస్థాయిలో నిర్మాణమవుతున్న ఈ చిత్రం ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ దశలో బిజీగా ఉంది. అద్భుతమైన గ్రాఫిక్స్ హాలీవుడ్ స్థాయి మేకింగ్ ఈ సినిమాని మరో లెవల్ కు తీసుకు వెళుతుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు.

ఆర్ కె ఇంటెర్నేషనల్” బ్యానర్ లో కె ఎస్ రామ కృష్ణ నిర్మించారు. అడ్వర్టైజ్మెంట్ రంగంలో ఎన్నో యాడ్స్ కి డైరెక్టర్ గా పనిచేసిన ప్రమోద్ సుందర్ తొలిసారిగా మెగా ఫోన్ పట్టి ఈ సినిమాను డైరెక్ట్ చేస్తున్నారు. హై టెక్నికల్ వాల్యూస్తో తెరకెక్కుతున్న ఈ కలియుగం సినిమా సినీ ప్రేక్షకులను రంజింప చేస్తుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు. దక్షిణ భారత భాషలతో పాటు హిందీలో కూడా ఈ సినిమాని పెద్ద ఎత్తున రిలీజ్ చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.